ప్రజాశక్తి

మంగళవారం 7 నవంబరు 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ఆస్పత్రిలో మహిళ కుమారి, వీరయ్య, చిన్నారి మృతదేహాలు

మృత్యువాహనం...

బస్టాండ్లో బస్సు బీభత్సం • ముగ్గురు దుర్మరణం • ఇద్దరికి గాయాలు

ప్రయాణీకులపైకి ఓ మృత్యువాహనం దూసుకొచ్చింది. పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్లో సోమవారం ఈ ఘోరం జరిగింది. ఆర్‌టిసి బస్సు బీభత్సం సృష్టించి ప్లాట్‌ఫారంపై దూసుకురావడంతో ఓ చిన్నారితోసహా ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బస్టాండ్‌లో దిమ్మెలు విరిగి ఫెన్సింగ్, కుర్చీలు, ఇతర ఫర్నీచర్ ధ్వంసమయ్యాయి. రెప్పపాటున ఊహించని విధంగా బస్సు దూసుకురావడంతో ప్రయాణీకు భీతావహులయ్యారు. భయాందోళనలతో పరుగులు తీశారు. ఏం జరిగిందో అర్థంగాక కొద్ది సేపు ఒక్కడ గందరగోళం ఏర్పడింది. ఘటన అనంతరం బస్టాండ్‌లో కొద్దిసేపు ఆర్‌టిసి సర్వీసులు ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయి. ఘటనాస్థలాన్ని ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు పరిశీలించారు. సిపిఎం రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర నాయకులు డి.కాశీనాథ్ సందర్శించి ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

(పూర్తి వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)

ప్రమాదానికి కారణమైన బస్సు

సంఘటనా ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు

పంట కాల్వలోకి దూసుకెళ్లిన స్కూల్ బస్సు

- తప్పిన పెను ప్రమాదం
- క్షేమంగా బయటపడిన 16 మంది విద్యార్థులు

ప్రజాశక్తి - కోడూరు : ఓ స్కూల్ బస్సు సోమవారం ఉదయం అదుపు తప్పి పంట కాల్వలోకి దూసుకువెళ్లింది. అయితే బస్సులో ప్రయాణిస్తున్న 16 మంది విద్యార్థులు క్షేమంగా బయటపడ్డారు. అవనిగడ్డలోని ఎన్ఆర్ విద్యాసంస్థకు చెందిన స్కూలు బస్సు ఉదయం 7.30 గంటలకు పిట్లపాలెం నుంచి విద్యార్థులతో బయలు దేరింది. విశ్వనాథపల్లి గ్రామ సమీపంలోకి వచ్చిన తర్వాత పంట కాల్వలోకి దూసుకెళ్లింది. వారాబందీ కారణంగా ఇరిగేషన్

పంట కాల్వలోకి దూసుకెళ్లిన స్కూల్ బస్సు

అధికారులు కాల్వల్లో నీటిని నిలిపివేశారు. ఈ నేపథ్యంలో పంట కాల్వలో కూడా నీరు తక్కువగా ఉండటంతో ముప్పు తప్పింది. ఘటన జరిగిన సమయంలో బస్సు డ్రైవరు ఫోన్లో మాట్లాడుతున్నాడని, ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి అదుపు తప్పడంతో పంట కాల్వలోకి దూసుకెళిందని ప్రత్యక్ష సాక్షులు, విద్యార్థులు తెలిపారు. రోడ్డుపై పెద్దపెద్ద గుంతల కారణంగా కట్టలు విరిగిపోవటంతో బస్సు అదుపు తప్పిందని కూడా చెబుతున్నారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనతో ఘటనాస్థకి చేరుకున్నారు. తమ బిడ్డలు క్షేమంగా బయట పడటంతో ఊపరిపీల్చుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు. అవనిగడ్డ ఎంఎల్ఎ సింహాద్రి రమేష్‌బాఉ సంఘటనా స్థలాన్ని పరిశీలించి బాధితులను పరామర్శించారు. పాఠశాల బస్సు బోల్తా ఘటన దురదష్టకరమని, కాల్వలో నీరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని జనసేన పార్టీ కోడూరు మండల అధ్యక్షులు మర్రే గంగయ్య అన్నారు. సంఘటన స్థలాన్ని జనసేన పార్టీ నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ రోడ్డుపై గుంతల కారణంగానే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని విమర్శించారు. పిట్టలంక గ్రామ సర్పంచ్ కనకాల వెంకటేశ్వరరావు, పార్టీ మండల ఉపాధ్యక్షులు తోట సోమశేఖర రావు, యలవర్తి గోపి, పరిశె సుబ్రమణ్యం తదితరులు సంఘటన ప్రదేశాన్ని పరిశీలించారు.

8, 9,10 తేదీల్లో కృష్ణాజిల్లాలో

ప్రజారక్షణ భేరి బస్సు యాత్రలు

- సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు వెల్లడి
- ఉయ్యూరులో వాల్‌పోస్టర్ ఆవిష్కరణ, పలుచోట్ల ప్రచారం

ప్రజాశక్తి - ఉయ్యూరు : అసమానతలు లేని అభివృద్ధికోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజారక్షణ భేరి బస్సు యాత్రలు, బహిరంగ సభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు పిలుపునిచ్చారు. ప్రజారక్షణభేరి బస్సు యాత్ర వాల్ పోస్టర్‌ను ఉయ్యూరులోని మానికొండ సుబ్బారావు, సూర్యావతి భవన్‌లో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరిగే బస్సు యాత్రలు, బహిరంగ సభలు గురించి నరసింహారావు మీడియాకు వివరించారు. అక్టోబర్ 30న పార్వతీపురం జిల్లా సీతంపేటలో, ఈనెల 2న శ్రీకాకుళం జిల్లా మందసలో ప్రారంభమైన బస్సు యాత్రలు ఈనెల

పోస్టర్ ఆవిష్కరణలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు, మాదల, కళ్లం, జ్యోతి, లక్ష్మణస్వామి తదితరులు

8న తేదీల్లో జిల్లాలోకి ప్రవేశిస్తున్నాయని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నేతృత్వంలో సీతంపేటలో ప్రారంభమైన బస్సు యాత్ర బుధవారం బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్‌లో కృష్ణాజిల్లాలోకి ప్రవేశిస్తుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రం గన్నవరం చేరుకుంటుందని వివరించారు. గన్నవరంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు లోక్‌నాదం, మంతెన సీతారాం నాయకత్వంలో (మిగతా 6లో)

వేగంగా ఇకెవైసి ప్రక్రియ

- ఎన్టీఆర్ జిల్లాలో 93శాతం నమోదు
- వర్షాల కోసం ఎదురు చూపు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లాలో 2023 ఖరీఫ్ సీజన్ పంటల ఈకేవైసి నమోదు ప్రక్రియ వేగంగానే నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 93 శాతం పూర్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో ఈ ఖరీఫ్‌లో పత్తి, వరి, మొక్క జొన్న, పెసలు, మిర్చి, మామిడితో పాటు ఇతర పంటలన్నీ కలిపి 312661 ఎకరాల్లో సాగు చేపట్టారు. వీటిల్లో 312156 ఎకరాలకు విఏఏ ఈకేవైసికి సంబంధించి అథన్టికేషన్ పూర్తి చేయగా, 311777 ఎకరాలకు విఆర్ఓ అథన్టికేషన్ కంప్లీట్ అయింది. అంటే 290988 ఎకరాలకు ఇప్పటి వరకు ఈకేవైసి పూర్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా 21672 ఎకరాలకు సంబంధించి నమోదు చేపట్టాల్సి ఉంది. దీనిలో 2944 ఎకరాల పత్తి, 5426 ఎకరాల వరి, పెసలు 237 ఎకరాలు, మొక్క జొన్న 345 ఎకరాలు, మిరప 2072 ఎకరాలతో పాటు 8077 ఎకరాల మామిడి తదితర పంటలు ఉన్నాయి. మరో వైపు ఎన్టీఆర్ జిల్లా అధిక శాతం వర్షాధారిత వ్యవసాయం కావడం వల్ల సీజన్ మొదలు నుంచి సరైన వర్ష పాతం లేక పోవడం వల్ల అన్ని మండలాల్లో పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయి. పత్తి, మిర్చి, వరితో పాటు ఇతర పంటలకు ఇదే దుస్థితి నెలకొంది. పత్తి, మిర్చి వంటి వంటలు సాగు చేపట్టిన రైతులు మరో తడి నీరు కోసం ఎదురు చూస్తున్నారు. వరి పంటకు అయితే మరో రెండు తడులు కోసం ఎదురు చూస్తున్నారు. మరో రెండు వారాల్లోగా వర్షాలు పడక పోతే రైతులు నష్ట పోయే ప్రమాదం నెలకొందని, సుమారు 30 శాతం నుంచి 40 శాతం పంటలపైన ఆశలు వదులుకోవచ్చని, ఈ పొలాన్ని దున్నేసే దుస్తితి నెలకొంటుందని అధికారులు చెబుతున్నారు. అయితే మూడు రోజులుగా వాతావరణం మేఘావృతం కావడం వల్ల ఆశలు చిగురించాయి. చినుకుల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ నెల ఒకటో తేది నుంచి నేటి వరకు 11.4మిమీ వర్ష పాతం నమోదైంది. మరో వైపు వాతావరణ శాఖ సమాచారం ప్రకారం నవంబరు మాసంలో ఇప్పటి వరకు ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా సగటున 152.6మిమీ వంతు వర్షాలు కురవాల్సి ఉండగా కేవలం 11.4మిమీలకే పరిమితమైంది.దాదాపు 93 శాతం లోటు వర్ష పాతమే కొనసాగుతోంది. గడచిన 24 గంటల్లో సగటున 0.7మిమీ వరకు వానలు పడాల్సి ఉండగా 3.5మిమీల వరకు కురిసింది.

విజయవాడలో రిక్షా తొక్కుతున్న సిపిఎం నేత సిహెచ్.బాబూరావు తదితరులు

అసమానతలు లేని రాష్ట్రాభివృద్ధే ధ్యేయం

సిపిఎం సభ ప్రచారాల్లో నేతలు వార్తలు 2వ పేజీలో

ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి - నందిగామ : గడపగడపకు- మన ప్రభుత్వం కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తోందని అని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అన్నారు. పొన్నవరం, బోడవాడ, తాటిగుమ్మి గ్రామాల్లో "గడపగడపకు- మన ప్రభుత్వం" పూర్తవడంతో ఆయా గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గుర్తించిన సమస్యలను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేందుకు ప్రభుత్వం సచివాలయానికి రూ.20 లక్షల నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నేడు రైతుల ఖాతాల్లో భరోసా నిధులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నేడు రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జామ చేయనున్నట్లు జగ్గయ్యపేట వ్యవసాయ సహాయ సంచాలకులు సి.భవాని సోమవారం తెలిపారు. జగ్గయ్యపేట సబ్ డివిజన్‌కు సంబంధించి 25,255 మంది సొంత భూమి కలిగిన రైతులు 10.102 కోట్ల రూపాయలు, 1,785 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన రైతులకు 2.057 కోట్లు జమ చేయనున్నట్లు ఆమె తెలిపారు.

ప్రభుత్వ భూమి పేదలకివ్వాలని వినతి

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణ శివారు హనుమంతు పాలెం 19వ వార్డు పరిదిలో సర్వే నెం. 323లో 22 ఎకరాలు ప్రభుత్వ బంజరు భూమి అర్హులైన పేదలకు పంపిణీ చేసి పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నందిగామ తహశీల్దారు నరసింహారావుకు హనుమంతు పాలెం గ్రామ పేద రైతులు వినతిపత్రం అందజేశారు. సిపిఎం నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సయ్యద్ ఖాసిం మాట్లాడుతూ అగ్రవర్ణాల ఆక్రమణలో వున్న ప్రభుత్వ భూమిని తక్షణమే పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

కోర్టు విధుల బహిష్కరణ

ప్రజాశక్తి - తిరువూరు : విజయవాడ న్యాయవాదిపై దాడి చేయడానికి నిరసనగా తిరువూరు బార్ అసోసియేషన్ అధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం కోర్టు విధులు బహిష్కరించారు. అనంతరం కోర్టు బయట నిరసన వ్యక్తం చేశారు. వారెంట్ అమలు చేయడానికి ఉయ్యూరు వెళ్ళిన అడ్వకేట్ పరసా రాజారాంపై కరెస్పాండెంట్, అతని కుమారుడు దాడి చేయటం దుర్మార్గమని బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంకురాత్రి జనార్ధనరావు, ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి అంజనరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజు, మేకల నాగేంద్ర ప్రసాద్, చింతల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మహీంద్రా జీతో స్ట్రాంగ్ వాహనం విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీ ఆధ్వర్యంలో జీతో స్ట్రాంగ్ కార్గో రవాణా వాహనం అత్యాధునిక సదుపాయాలతో మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ సెంటర్ హెడ్ కె.ఎస్.ఆర్.ప్రసాద్ తెలిపారు. నగరంలోని మహీంద్రా సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బెస్ట్ ఇన్ సెగ్మెంట్ మైలేజ్‌తో అధిక పేలోడ్ సామర్థ్యం కల సౌకర్యాలతో ఈ వాహనాన్ని రూపొందించారన్నారు. జీతో స్ట్రాంగ్ వాహనం కార్గో రవాణాకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారను. డీజిల్ 32 కిలోమీటర్లు మైలేజ్ వస్తుందన్నారు. సరికొత్త డీజిటల్ క్లస్టర్ దీని ప్రత్యేకత అన్నారు.

చెరువు అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణం లోని ఎంతో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఊర చెరువు సుందరీ కరణ పనులను సోమవారం ప్రముఖ ఆర్కిటెక్చర్ రమేష్ పరిశీ లించినట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలి పారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ఆర్కిటెక్చర్ రమేష్ పరిశీలనలో కొన్ని సలహాలు, సూచనలు చేశారని, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, పిల్లలకు, పెద్దలకు పార్కు వంటివి అధునాతన పద్ధతిలో నిర్మాణాలు చేపట్టిన ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్లు కొలగాని రాము, వైసిపి నాయకులు కాశీ కిషోర్, పూసల పుల్లారావు, తన్నీరు నాగేంద్ర, దువ్వల రామకృష్ణ, మోరే కిషోర్, గింజుపల్లి కష్ణ, విజయవాడ దుర్గ గుడి డైరెక్టర్ నంబూరి రవి, మున్సిపల్ డీ ఈ శివ కోటేశ్వరరావు, ఏ ఈ హనుమంత రావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలి :యుటిఎఫ్

సత్యనారాయణ

జె.సుదానంద్

ఎం.కృష్ణయ్య

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని యుటిఎఫ్ నాయకులు అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు సిపిఎస్, జిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 5న ఇబ్రహీంపట్నంలో జరిగిన యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ కౌన్సిల్ సమావేశంలో జగ్గయ్యపేట మండలంలోని ఉపాధ్యాయులు ఎం.కష్ణయ్య జిల్లా సహాధ్యక్షులు, జె.సుధానంద్ జిల్లా కార్యదర్శిగా, జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎల్.వి.సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ జిపిఎస్ విధానాన్ని ఒప్పుకునే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. ఉపాధ్యాయులకు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎపిజిఎల్ఐ ఫైనల్ క్లెయిమ్స్, పిఎఫ్ పార్ట్ పేమెంట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఒకటవ తేదీనే ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని కోరారు.

25, 26 తేదీల్లో ఎస్ఎఫ్ఐ మహాసభ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా మహాసభ జగ్గయ్య పేట పట్టణంలో నవంబర్ 25, 26 తేదీలలో జరగనున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏం.సోమేశ్వర రావు తెలిపారు. ఈ జిల్లా మహాసభల పోస్టర్ ను మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు జి.గోపీనాయక్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ప్రణయ్ తేజ, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఎండిన పంటల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలో బలుసుపాడు, అన్నవరం, రెడ్యానాయక తండా గ్రామాల్లో ఎండిపోతున్న పత్తి, మిర్చి, వరి తదితర పంటలను ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం, మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్, తెలుగు రైతు ప్రతినిధులు పరిశీలిస్తారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కట్ట వెంకట నరసింహారావు తెలిపారు. సోమవారం విడుదల చేసిన పత్రికల్లో ఆయన మాట్లాడుతూ సాగునీరు అందక నానా ఇబ్బందులు పడుతున్న రైతులను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని 26వ వార్డ్‌లోని చెరుకూరి బజారులో రోడ్డుకు రెండు వైపుల మున్సిపల్ సాధారణ నిధులనుండి మంజూరైనా రూ.10.35లక్షలతో డ్రైన్ పనులకు సోమవారం వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఉదయ భాను సహకారంతో ఇప్పటికే మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘ వేంద్ర సిమెంట్ రోడ్స్, డ్రైన్స్ నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ పి.సుందరమ్మ, వైస్సార్సీపీ నాయకులు బాబు, రామారావు, సచివాలయం సిబ్బంది, కాంట్రాకర్ పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

పట్టణ సమస్యలపై వినతి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పట్టణంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నాయకులు, కార్యకర్తలు రెవెన్యూ డివిజన్ అధికారి మాధవికి, నగర పంచాయతీ కమిషనర్ బాలకృష్ణకు. సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం.నాగేంద్రప్ర సాద్ మాట్లాడుతూ తిరువూరులో అసంపూర్తిగా నిర్మించి ఉన్న టిట్కో ఇళ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు తక్షణమే ఇవ్వాలని, పట్టణంలో అస్తవస్తంగా ఉన్న డ్రైనేజీని తక్షణమే శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, మంచినీటి పైపుల కోసం పగలగొట్టిన సిమెంట్ రోడ్లను తక్షణమే నిర్మించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో వ్యాపార కూడలలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయా లని, తిరువూరు నగర పంచాయతీలో అదనపు కార్మికు ల పేరుతో గత ఆరు సంవత్సరాల తొమ్మిది నుంచి పనిచేస్తున్న 15 మంది కార్మికులను తక్షణమే ఆప్కాస్ తీసుకొని, జీవో ప్రకారం వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం, ఎస్వీ భద్రం, నాయకులు వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

అసమానతలు లేని రాష్ట్రాభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి - విజయవాడ : ముఠా కార్మికుల సంక్షేమం కోసం, వారి హక్కుల సాధన కోసం ఈ నెల 15న సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే "ప్రజారక్షణ భేరి" సభలో ముఠా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు పిలుపునిచ్చారు. గవర్నర్‌పేట ఆలీబేగ్ స్ట్రీట్ వద్ద ముఠా కార్మికుల జనరల్ బాడీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ జరుగుతున్న బహిరంగ సభలో ముఠా కార్మికుల కుటుంబాలతో సహా పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు. అనంతరం బహిరంగ సభ పోస్టర్ విడుదల చేశారు. ముఠా మూడు చక్రాల బండిని తొక్కుతూ ముఠా కార్మికులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కె.దుర్గారావు, ముఠా వర్కర్స్ యూనియన్ సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాములు, నగరనాయకులు సిహెచ్ నరసింహులు, ముఠాకార్మికులు పాల్గొన్నారు. వాంబే కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె దుర్గారావు కోరారు. జంధ్యాల దక్షిణామూర్తి స్కూల్ వద్ద నుండి ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం సెంట్రల్ సిటీ నగర కమిటీ సభ్యులు షేక్ పీరు సాహెబ్, నాయకులు పాల్గొన్నారు. **గంపలగూడెం:** స్థానిక పార్టీ కార్యాలయంలో సభ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతారాం రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్, మల్లవరపు కుటుంబరావు, తదితరులు పాల్గొన్నారు. **వత్సవాయి :** లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని రాష్ట్ర అభివద్ధే లక్ష్యంగా సిపియం ఆధ్వర్యంలో ఈ నెల 15న మాకినేని బసవ పున్నయ్య స్టేడియం, విజయవాడలో జరిగే ప్రజా రక్షణ భేరీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచార జాతా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యుడు చనుమోలు సైదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వత్సవాయి మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు బైక్‌ర్యాలీ : నేడు బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్ తెలిపారు. ఈ ర్యాలీ లింగాల నుండి చిట్యాల, మక్కపేట భీమవరం, గోపినేనిపాలెం, మంగోళ్ళు, పెద మోదుగుపల్లి, రామచంద్రపురం, ఇందుగుపల్లి, కన్నె

సిపిఎం సభ ప్రచారాల్లో నేతలు

వేడు తదితర గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. **మైలవరం :** ఈ నెల 15వ తేదీన సింగ్‌నగర్ ఎంబి స్టేడియంలో జరిగే సిపిఎం ప్రజారక్షణ భేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం విస్తతంగా బైక్ ర్యాలీలు నిర్వహించారు. గణపవరంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి ఆంజనేయులు బైక్ ర్యాలీని ప్రారంభించారు. వెల్వడం, మైలవరం, మీదుగా అనంతవరం గ్రామాల్లో బైక్ ర్యాలీ కొనసాగింది. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాసులు పాలెం గ్రామం వద్ద బెండ రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గిట్టుబాటు ధర లేదని రైతులు వాపోయారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజారక్షణభేరి సభను అన్ని వర్గాల వారు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రావూరి రమేష్ బాబు, మండల నాయకులు చాట్ల సుధాకర్ పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు :** మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో సిపిఎం ప్రజా రక్షణ భేరి గోడ పత్రికను సిపిఎం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం ఎన్టీఆర్ జిల్లా సెక్రటేరియట్ సభ్యుడు కోట కళ్యాణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వల్లబుదాసు.తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా విజయవాడలో ఈనెల 15న జరిగే ప్రజా రక్షణ బేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట, చిల్లకల్లు, అనుమంచిపల్లి గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. బహిరంగ సభకు అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొంటారని తెలిపారు. **నందిగామ :** నందిగామ మండలం రాఘవాపురం గ్రామంలో వాల్ పోస్టర్లు సిపిఎం నాయకులు విడుదల చేశారు. ఈ కార్యక్ర మంలో నాయకులు కటారపు గోపాల్ పార్టీ నందిగామ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, పాల్గొన్నారు. **కంచికచర్ల :** రైతు బజార్, మొయిన్ రోడ్డు, చెవిటికల్లు రోడ్డు సెంటర్, వివిధ రంగాల కార్మికలను కలిసి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్ కర పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు బెజ్జం భూషణం, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వత్సవాయిలో...



పెనుగంచిప్రోలులో...

నందిగామలో...

విజయవాడలో...

మైలవరంలో...

జగ్గయ్యపేటలో...

కంచికచర్లలో...

గంపలగూడెంలో

'టెక్స్‌టైల్ పరిశ్రమలకు బకాయిలు చెల్లించాలి'

ప్రజాశక్తి-ఉంగుటూరు: టెక్స్‌టైల్ పరిశ్రమలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని పారిశ్రామిక క్లస్టర్ జిల్లా కన్వీనర్ బేతా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో ఆరు స్పిన్నింగ్ మిల్లులు ఉండగా ఒక పరిశ్రమ మూతపడిందని మిగిలిన ఐదు పరిశ్రమలు నీటిఒడ్డు బిడ్డ లాగా కాలం గడుపుతున్నాయని అన్నారు. దీనికి కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలేనన్నారు. కేంద్ర ప్రభుత్వం టెక్స్‌టైల్ అప్డేషన్ ఫండు (టఫ్)2012 నుండి ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విద్యుత్ రాయితీ బకాయలు 2017 నుండి పరిశ్రమలకు చెల్లించడంలేదని తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని పరిశ్రమలు దెబ్బతినే ప్రమాదం ఉందని వందలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నుంచి పరిశ్రమలకు చెల్లించవలసిన టఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రాయితీలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు ఉంగుటూరు మండల కార్యదర్శి కడవకొల్లు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలను రద్దు చేయాలి

ప్రజాశక్తి-గుడివాడ: పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి టి.తాతయ్య డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ గత నాలుగు సంవత్సరాల కాలంలో విద్యుత్ ఛార్జీలను ఎనిమిది సార్లు పెంచారన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు కార్యక్రమాన్ని విరమించాలన్నారు. ప్రజలను మోసం చేస్తున్న ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గుడివాడ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-గుడివాడ: నాయీ బ్రాహ్మణ సంక్షేమానికి సిఎం జగన్మోహనరెడ్డి పెద్దపీట వేశారని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ తొండమల్ల పుల్లయ్య అన్నారు. సోమవారం ఓ శుభకార్యానికి హాజరైన ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అత్యంత ప్రాముఖ్యం కలిగిన టిటిడి పాలకవర్గంలో ఏనాడూలేని విధంగా డైరెక్టర్‌ను నియమించడం నాయీ బ్రాహ్మణుల పట్ల జగన్‌కు గల అభిమానాన్ని తేటతెల్లం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌బి ప్రసాద్, చిత్తాబత్తుల సాంబశివరావు, ద్రోణాదుల రామకృష్ణ, చుండి బాబి, చుండి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు 'జవాన్' సినిమా ప్రదర్శన

మాట్లాడుతున్న సినీ పోలీసు సంస్థ సెంటర్ హెడ్ మురళీకృష్ణ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విద్యార్థులకు చదువుతో పాటు వినోదాన్ని అందించడం అభినందనీయమని పలువురు వక్తలు అన్నారు. సినీ పోలీస్, రౌండ్ టేబుల్ ఇండియా విజయవాడ శాఖ, లేడీస్ సర్కిల్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లోని సుమారు 200 మంది విద్యార్థులకు పీవీపీ మాల్‌లోని సినీ పోలీస్ థియేటర్లో సోమవారం జవాన్ సినిమాను ప్రదర్శించి, విశ్రాంత సమయంలో తినుబండరాలు అందజేశారు. ఈ సందర్భంగా సినీ పోలీసు సంస్థ సెంటర్ హెడ్ మురళీకృష్ణ మాట్లాడుతూ సోమవారం దేశంలోని 38 పట్టణాలలో పది వేల మందికి పైగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు జవాన్ సినిమాను చూపించినట్లు తెలిపారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందిస్తూ మరోపక్క పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత స్థాయిలో ఉన్న మల్టీప్లెక్స్ సినిమా హాల్లో సినిమాను చూపించడం, వారిలో మనోధైర్యాన్ని పెంపొందించి మానసిక ఉల్లాసాన్ని కల్పించడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమని అన్నారు. రౌండ్‌టేబుల్ ఇండియా విజయవాడ శాఖ ఛైర్మన్ ధీరజ్ సింగ్ మాట్లాడుతూ అమ్మ సమస్త ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఇప్పటివరకు మూడు వేల పాఠశాల తరగతి గదులను నిర్మించడం జరిగిందన్నారు. బాలికల కోసం పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ పోలీసు సంస్థ కార్యదర్శి శ్రీకర్, ఎస్.టి.కౌశిక్, సభ్యులు వీనీలా ఐశ్వర్య, ప్రతిభా ఆఫ్ సెట్ ప్రింటర్స్ ఛైర్మన్ కాట్రగడ్డ మోహన్ పాల్గొన్నారు.

15 నుండి హోమ్‌గార్డెన్‌పై పోటీలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: రోజ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుండి 30వ తేదీ వరకు హోమ్ గార్డెన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు జి.ఎస్.ఆర్.మోహన్‌రావు తెలిపారు. పటమటలోని ఫన్‌టైమ్స్ క్లబ్‌లో పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మోహనరావు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజ్ సొసైటీ గత ఆరు సంవత్సరాలుగా ఫల, పుష్ప ప్రదర్శన నిర్వహిస్తుందన్నారు. ఈ ఏడాది మొదటిసారిగా హోమ్ గార్డెన్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలనే ఉద్దేశంతోనే ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీలు బిగ్ గార్డెన్స్, స్మాల్ గార్డెన్స్, వెజిలబుల్స్, ఫ్రూట్ గార్డెన్స్, బాల్కనీ, టెర్రస్ గార్డెన్స్ నాలుగు విభాగాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. విజేతలకు నగదు ప్రోత్సాహక బహమతులు కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. సొసైటీ కార్యదర్శి పద్మప్రియ మాట్లాడుతూ జనవరి 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు నగరంలోని సిద్దార్ధ ఫార్మశీ కళాశాలలో హార్టికల్చరల్ షో నిర్వహిస్తున్నామని తెలిపారు. మొక్కల ప్రదర్శనతో పాటు అమ్మకాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. హోమ్ గార్డెన్ పోటీల్లో పాల్గొనే వారు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. 81799 77017 ఫోన్ నెంబర్ ద్వారా వివరాలను తెలుసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో రోజ్ సొసైటీ సభ్యులు ఉషారాణి, జి.జ్యోత్న, రత్నలక్ష్మి, సీతామహాలక్ష్మి, జి.లక్ష్మీ, విశాల, రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సోనీ ఆల్ఫా 7సి కెమెరాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: సోనీ ఆల్ఫా 7సి కెమేరాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సోనీ సెంటర్ ఎం.జి. రోడ్డు ప్రతినిధి కె.రాజశేఖర్ తెలిపారు. ఆల్ఫా 7సి సిరీస్‌లకు రెండు నూతన జోడింపులను చేర్చి ఆవిష్కరించినట్లు తెలిపారు. 7సి2, ఆల్ఫా 7సిఆర్‌లను వినియోగదారుల కోరిక మేరకు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈనూతన మోడళ్లలో కాంపాక్ట్ సైజ్, అధిక మొబిలిటీ, మెరుగైన సబ్జెక్ట్ రికగ్నిషన్ , ఏఎఫ్ పనితీరులతో అంతర్నిర్మిత ఏఐ ప్రాసెసింగ్ యూనిట్ ప్రత్యేకత అన్నారు. అధునాతన వీడియో పనితీరు, ఆపరేబిలిటీ, కనెక్టివిటీ తదితర ప్రత్యేకతలు ఉన్నాయని తెలిపారు. ఇవి అన్ని సోనీ సెంటర్లు, సోనీ డీలర్లు, ఆల్ఫా ప్లాగ్ షిప్ స్టోర్లలోనూ లభ్యమవుతుందని తెలిపారు.

కెబిఎన్ సేవలు అభినందనీయం : వెలంపల్లి

ప్రజాశక్తి-వన్‌టౌన్: కేబీఎన్ కళాశాల సామాజిక వికాసానికి గడిచిన 59 సంవత్సరాలుగా అపూర్వమైన సేవలు అందిస్తుందని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల 59వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఆ కళాశాల ప్రాంగణంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపును వెలంపల్లి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేబీఎన్ కళాశాల కేవలం విద్యారంగానికి పరిమితం కాకుండా సామాజిక సేవలో ప్రముఖ పాత్ర పోషిస్తూ ముందుకు సాగుతుందన్నారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు తొమ్మండ్రు శేషయ్య, తూనికుంట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ 107 సంవత్సరాల చరిత్ర కలిగిన హిందూ హైస్కూల్స్ కమిటీ ఆధ్వర్యంలో 1964లో ఈ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయటం జరిగిందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ కళాశాల అందుకున్న విజయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హిందూ హైస్కూల్స్ కమిటీ కళాశాల కోశాధికారి అన్నం రామకృష్ణారావు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు డిపి రామకృష్ణ, జలూరి నాగశ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పిఎసిఎస్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-మోపిదేవి: మండల పరిధిలోని మేళ్లమర్తి లంక నూతన పిఎసిఎస్ కార్యాలయాన్ని కృష్ణ బ్యాంక్ ఛైర్మన్ తాతినేని పద్మావతితో కలిసి అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణ బ్యాంకు రాష్ట్రంలో చరిత్ర సృష్టించిందన్నారు. రైతులకు రుణాల మంజూరు విషయంలో, ఆధునిక సాంకేతిక అందిపుచ్చుకోవడంలో జాతీయ బ్యాంకులతో పోటీపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి కెడిసిసి బ్యాంక్ మేనేజర్ సలోమి , మేళ్లమర్తి లంక సొసైటీ అధ్యక్షులు ఆర్ వెంకటరమణ, బ్యాంక్ డైరెక్టర్ అర్జ లక్ష్మీ తులసిదేవి, సర్పంచి కొలసాని వెంకటకృష్ణ, నాగయ్యతిప్ప సర్పంచ్ గరికపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆశీర్వాద్ మసాలా కారం విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: సుగంథ ద్రవ్యాల విభాగంలో ప్రముఖ బ్రాండ్లలో ఒకటైన ఐటిసి ఆశీర్వాద్ కంపెనీ మసాలా కారం నూతన ఉత్పత్తిని తీసుకువచ్చినట్లు సంస్థ మార్కెటింగ్ ప్రతినిధి రాజేష్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని సంస్థ కార్యాలయం నందు నూతన ఉత్పత్తుల ఆవిష్కరణను పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశీర్వాద్ మసాలా కారం వినియోగదారుల కోసం సరికొత్తగా రూపొందించినట్లు తెలిపారు. మసాలా కారం ఇంట్లో తయారుచేసిన ఆహారం యొక్క రుచిని కాపాడుతూనే భోజనం రుచిని పెంచుతుందన్నారు. ఆశీర్వాదం మసాలా కారం అనేది మిరపకాయ, వెల్లుల్లి, జీలకర్ర, కొత్తిమీర, కరివేపాకులను కలిగి ఉన్న సంప్రదాయ సుగంథ ద్రవ్యాల యొక్క ప్రత్యేక మిశ్రమంగా రూపొందించినట్లు తెలిపారు.

మల్లేశ్వరస్వామి ఆలయ పనుల పరిశీలన

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అభివృద్ధి పనులలో భాగంగా నిర్మాణంలో ఉన్న శ్రీ మల్లేశ్వర స్వామి వారి నూతన ఆలయ పనులను సోమవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్ రామరావు దేవాదాయ శాఖ స్థపతి పరమేశ్వరప్పతో కలిసి పరిశీలించారు. పనుల స్టేటస్ తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఇంజినీరింగ్ అధికారులకు, కాంట్రాక్టరుకు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ప్రజాశక్తి-వన్‌టౌన్: కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని టూటౌన్ పోలీసలు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బురడా వీధిలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు టూటౌన్ పోలీసులు దాడిచేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.15,210 నగదు స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసినట్లు సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

ప్రజా సంకల్ప యాత్ర ఆరేళ్ల సంబరాలు

పెడనలో...

ప్రజాశక్తి-గూడూరు: వైయస్ జగన్ నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్ర ఆరు సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ఆ పార్టీ శ్రేణులు పెడన నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో సోమవారం కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా పెడన పట్టణ అధ్యక్షులు బండారు మల్లికార్జునరావు, పెడన సచివాలయాల కన్వీనర్ మతిన్ ఖాన్, వైసిపి యువజన విభాగం నాయకులు కటకం నాగకుమార్ మాట్లాడుతూ వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నాలుగున్నర సంవత్సరాలుగా నవరత్నాలు పథకాల ద్వారా కోట్లాది మంది సామాన్య ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు అరాఫతుల్లా ఖాన్, కౌన్సిలర్ పిచ్చిగా సతీష్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మున్నా, వీణమ్ రాము, సాలార్, చిట్టూరి పశుపతినాథ్‌బాబు, ఎండి ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ:** స్థానిక వైసిపి కార్యాలయంలో వైఎస్‌ఆర్ విగ్రహానికి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎంవి నారాయణరెడ్డి, మండలి హనుమంతరావు, రేమల్లి నీలాకాంత్, మామిళ్ళ ఎలీషా, మెరుగుమాల కాళీ, వెంపటి సైమన్ తదితరులు పాల్గొన్నారు. **బంటుమిల్లి:** బంటుమిల్లి మండల కన్వీనర్ సుజ్ఞానం మహేష్ ఆధ్వర్యంలో లక్ష్మీపురం సెంటర్లో ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలివెల చిన్నబాబు, స్టేట్ మత్స్య కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమాని శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కందుల నాగేశ్వరావు, వైస్ ఎంపీపీ ఒడిమే చిన్నారిబాబు, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ పాలడుగుల బాబురావు తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** స్థానిక వైసిపి కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, ఎంపిపి తుంగల సుమతిదేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ బాష, ఎంపిటిసి తోట గణేష్ లంకమ్మ అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ అన్నపురెడ్డి రామదాసు తదితరులు పాల్గొన్నారు. **భవానీపురం:** స్థానిక 42వ డివిజన్ శివాలయం సెంటర్ వద్ద గల వైఎస్‌ఆర్ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు

భవానీపురంలో...

అనంతరం ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, దుర్గగుడి మాజీ ఛైర్మన్ పైలా సోమినాయుడు, జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షులు గౌస్ మొహిద్దీన్, స్టాండింగ్ కమిటీ మెంబర్ గుడివాడ నరేంద్ర, పడిగపాటి చైతన్య రెడ్డి, యరడ్ల ఆంజనేయ రెడ్డి, ఎండీ ఇర్ఫాన్, మైలవరపు రత్నకుమారి దుర్గారావు, మైలవరపు కష్ణ, అబ్దుల్ అర్షద్ అకీబ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద తీరును పరిశీలిస్తున్న బాబూరావు, కాశీనాథ్

బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్

ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక పిఎన్ బస్‌స్టేషన్లో సోమవారం జరిగిన బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. ఆపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్‌తో కలిసి ఆయన సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించారు. ఘటనకు దారితీసిన పరిస్థితులను స్థానిక ప్రయాణికులు, ఆర్‌టిసి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు బాబూరావు సానుభూతి తెలిపారు. మృతుల కుంటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కాలం చెల్లిన, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న బస్సులను నడుపుతూ ప్రయాణీకులు, ఆర్‌టిసి కార్మికుల జీవితాలతో ప్రభుత్వం, యాజమాన్యం చెలగాటమాడుతున్నాయని విమర్శించారు. ఆర్‌టిసి కార్మికులకు భద్రత లేకుండా పోయిందన్నారు. ఘటనకు రాష్ట్ర ప్రభుత్వం, ఆర్‌టిసి యాజమాన్యం పూర్తి నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణకు దగ్గర్లో ఉన్న సీనియర్ డ్రైవర్లతో ఎటువంటి శిక్షణ ఇవ్వకుండానే మెట్రో లగ్జరీ ఎసి వంటి సర్వీసులను నడిపించడం శోచనీయమన్నారు. అవార్డులు,రివార్డులు వస్తే ప్రభుత్వం, ఆర్‌టిసి యాజమాన్యం ఘనతగా చెప్పుకుంటారని, సాంకేతిక లోపం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే కార్మికులపై నెట్టడం యాజమాన్యానికి పరిపాటిగా మారిందన్నారు. కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులు కొనుగోలు చేయాలని కోరారు.

యాజమాన్యం పూర్తిబాధ్యత వహించాలి : సిపిఐ

ప్రజాశక్తి-విజయవాడ : బస్సు ప్రమాదానికి రాష్ట్ర ప్రభుత్వం, ఆర్‌టిసి యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని సిపిఐ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు అన్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

బాధ్యులెవరు ?

ప్రజాశక్తి-విజయవాడ: బస్టాండ్లో ప్లాట్‌ఫారంపైకి ఆర్‌టిసి బస్సు దూసుకొచ్చి ముగ్గురు దుర్మరణానికి ఎవరు కారణమనే ప్రశ్న తలెత్తుతోంది. డ్రైవర్ లోపమా, ఆర్‌టిసి యాజమాన్యం లోపమా అనేది నివేదికలోగానీ వెల్లడికాదు. అయితే ఆర్‌టిసి సిబ్బంది మాత్రం...ప్రమాద నెపం డ్రైవర్‌పైనే నెట్టేసి, ప్రభుత్వం, యాజమాన్యం వైపు నుంచి ఎటువంటి తప్పిదంలేదనే దిశగా విచారణ జరిగే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. బస్సు కండీషన్, డ్రైవర్లకు వచ్చిన శిక్షణ అంశాలను క్షేత్రస్థాయిలో సునిశితంగా పరిశీలిస్తే...ప్రభుత్వం, యాజమాన్యం తప్పిదం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని ఆర్‌టిసి సిబ్బంది అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్ ప్రకాశంతోపాటు సుమారు 20 మంది డ్రైవర్ల విధులను రాష్ట్రవ్యాప్తంగా మెట్రో లగ్జరీ ఎసి సర్వీసులు, ఇతర ఓల్వా లాంటి సర్వీసులకు మళ్లించారు. ఇప్పటి వరకు క్లచ్ ఉన్న బస్సు సర్వీసులపై వీరంతా డ్రైవర్లగా విధులు నిర్వహించారు. అయితే తాజాగా వచ్చిన ఆటోమేటిక్ సిష్టంతో నడిచే బస్సులపై విధులు వీరికి కొత్త. న్యూ టెక్నాలజీతో అప్రమత్తంగా ఉంటూ నిశితంగా వ్యవహరిస్తూ ఈ సర్వీసులను నడుపుతుండాలి. సోమవారం జరిగిన ఘటనకు కారణమైన బస్సు ఆటోమేటిక్ సిష్టంతో నడిచేదే. దీనిని నడపడమే డ్రైవర్లకు కొత్తగా ఉంటే...మైనర్ రిపేరుకు వచ్చిన బస్సును గ్యారేజిలో సరిచేయకుండానే డ్రైవర్‌కు అప్పగించారనే చర్చ సాగుతోంది. ఎక్స్‌లేటర్‌కు తాత్కాలికంగా తాడు కట్టి, నడుపుతున్నారనే చెబుతున్నారు. శిక్షణ సరిగా లేనందున అంతగా అనుభవం, అవగాహన లేక ఎక్స్‌లేటర్ తొక్కడంతో ఫస్ట్ గేర్‌లో ఉన్న బస్సు ఒక్కసారిగా ప్లాట్‌ఫారంపైకి దూసుకుపోయిందని సిబ్బంది చెబుతున్నారు. ఆటోమేటిక్ సిష్టంతో నడిచే ఇటువంటి బస్సులను నడపాలంటే మూడు నాలుగు నెలలపాటు శిక్షణ అవసరమని చెబుతున్నారు. అన్ని రకాలుగా అవగాహన వచ్చిన తర్వాతనే ఈ బస్సులను అప్పగించాల్సి ఉంటుందని అంటున్నారు. అయితే ఈ డ్రైవర్లకు కేవలం ఒక రోజు మాత్రమే శిక్షణ ఇచ్చినట్లు తెలిసింది. సర్వీసు చివరి దశలో ఉన్న (సుమారు 60 సంవత్సరాల పైబడి) 20 మంది డ్రైవర్లను శిక్షణ పేరుతో తీసికెళ్లి ఒక్కొక్కరికి గంట అరగంట పాటు స్టీరింగ్ చేతికిచ్చి జాతీయ రహదారిపై నడిపించాలని తెలిసింది. అందుబాటులో సరైన మరమ్మతులకు మెటీరియల్ లేక బస్సులు కండీషన్లో ఉండటం లేదనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్ ప్రకాశంనకు మరో మూడు మాసాలు మాత్రమే సర్వీసు ఉంది. ప్రభుత్వం, యాజమాన్యం తగిన జాగ్రత్తలు తీసుకోకుండా ప్రయాణీకుల ప్రాణాలతో, డ్రైవర్ల జీవితాలతో చెలగాటమాడుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. ఇదేరీతిలో వందల సంఖ్యలో ఫిట్‌నెస్ లేని సర్వీసులను రోడ్లపై నడుపుతున్నారని విమర్శ కూడా ఉంది. అంతేగాక కొన్ని రూట్లలో పల్లె వెలుగు బస్సులకు నాన్‌స్టాప్ బోర్డులు పెట్టి నడుపుతున్నారన్న విమర్శలూ ఉన్నాయి. ఏది ఏమైనా ఈ ఘోరమైన ఘటనను పరిశీలిస్తే ప్రభుత్వం, యాజమాన్యం బాధ్యతారాహిత్యం కనిపిస్తోందని ఆరోపణలు వస్తున్నాయి.

జిల్లా ఇన్చార్జి మంత్రి తానేటి వనిత తీవ్ర దిగ్భ్రాంతి

ప్రజాశక్తి-విజయవాడ: బస్టాండ్లో బస్సు ప్రమాద ఘటనపై రాష్ట్ర హోంమంత్రి, ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ తానేటి వనిత ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన అత్యంత బాధాకరం, దురదష్టకరమని అన్నారు. మతుల కుటంబాలకు తన ప్రగాఢ సానభూతి వ్యక్తం చేశారు క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంటనే స్పందించి మతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించారని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోందన్నారు. దోషులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రమాదంపై 24 గంటల్లో విచారణ పూర్తి

ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు

ప్రజాశక్తి-విజయవాడ : స్థానిక పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో జరిగిన ఆర్‌టిసి బస్సు ప్రమాదంలో ముగ్గురు మరణించడం, ఇద్దరికి గాయాలు కావడం అత్యంత దురదృష్టకరమని ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు అన్నారు. బస్‌స్టేషన్‌లోని ఆర్‌టిసి సమావేశ మందిరలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇది మానవ తప్పిదమా లేక యాత్రిక తప్పిదమా అనేది 24 గంటల్లోపే విచారణ జరిపిస్తామన్నారు. ఘటనకు దారితీసిన పరిస్థితులను వెల్లడిస్తామన్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 231 ఫిట్‌నెస్ లేని సర్వీసులుండగా, వీటి స్థానంలో 1500 సర్వీసుల కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చామని తెలిపారు. నెలకు 200 బస్సుల చొప్పున వస్తాయన్నారు. సర్వీసుల కండీషన్ సరిగా ఉండేలా, పర్యవేక్షణను పెంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈసమావేశంలో ఆర్‌టిసి ఇడిలతోపాటు ఎన్‌టిఆర్ జిల్లా ప్రజారవాణా అధికారి ఎంవై.దానం పాల్గొన్నారు.

మార్చురీ వద్ద ఆర్తనాదాలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్ : బస్టాండ్‌లో జరిగిన ఆర్‌టిసి బస్సు ప్రమాదంలో మరణించిన ముగ్గురు మృతదేహాలను విజయవాడ ప్రభుత్వాస్పత్రి మార్చురీకి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృత దేహాలను బంధువులకు అందజేశారు. అంతకుముందు బస్సు ప్రమాదంలో మరణించారనే వార్త తెలియగానే మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు ఆస్పత్రికి తరలివచ్చారు. ఆస్పత్రి ప్రాంగణం వారి ఆర్తనాదాలతో మారుమోగింది. సంవత్సరంన్నర చిన్నారి మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర దుఖంతో ఉన్నారు. మార్చురీ వద్ద బంధవుల ఆర్తనాదాలతో అక్కడకు వచ్చిన వారు కూడా వారిని చూసి కన్నీటిపర్యంతమయ్యారు.

ఏమైందో తెలియదు... క్షణాల్లో జరిగిపోయింది... : క్షతగాత్రుడు సురేష్‌బాబు

బస్సు ప్రమాదంలో బస్టాండ్‌లో టికెట్ కండక్టర్‌గా పనిచేస్తున్న సురేష్‌బాబు కాలికి గాయమవడంతో ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై సురేష్ బాబు మాట్లాడుతూ ఏమి జరిగిందో తెలియదని... బస్టాండ్‌లోని 12వ నెంబర్ ఫ్లాట్‌ఫామ్‌పై కూర్చుని ఉన్న తమపైకి క్షణాల్లోనే బస్సు దూసుకు వచ్చిందన్నారు. కాసేపు ఆగిచూస్తే బస్సు కాలిపై ఉందని, అక్కడే కొంతమంది అరుపులు, కేకలు వినిపించాయని, కాలికి గాయమై తాను తీవ్ర నొప్పితో బాధపడుతుండగా, అంబులెన్స్‌లో ఇక్కడికి తీసుకువచ్చారని తెలిపారు. తాను విజయవాడ -2 డిపోలో పని చేస్తున్నానని, కండక్టర్‌గా రెండు నెలల నుండి విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు.

భీతావహం...

ప్రజాశక్తి-విజయవాడ: నగరంలోని పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్లో సోమవారం జరిగిన ఘోర ఘటనతో ఆ ప్రాంతంలో భీతావహ వాతావరణం నెలకొంది. మృతులపైకి బస్సు టైర్లు ఎక్కడంతో అక్కడ రక్తం మడుగు ఏర్పడింది. ప్లాట్‌ఫారంపై ఉన్న స్టీల్ రెయిలింగ్, కుర్చీలు, ఫ్లోరింగ్‌కు ఉపయోగించిన టైల్స్, బస్‌స్టేషన్ సిమెంట్ పిల్లర్‌కు చుట్టూతా అమర్చిన రేకు, టివి తదితరాల ధ్వంసమై చెల్లాచెదురుగా పడ్డాయి. ప్లాట్‌ఫారంనకు ఉన్న రెండు మెట్లను కూడా ఢీకొట్టి ఎదురుగా ఉన్న కుర్చీలు, రైయిలింగ్‌ను ధ్వంసం చేసి 10 మీటర్ల దూరంలో ఉన్న షాపుల సమీపానికి బస్సు దూసుకొచ్చింది. దీంతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం ఏర్పడింది. బస్సుకింద పడిన వారిని ప్రయాణీకులు, సెక్యూరిటీ సిబ్బంది బలవంతంగా బయటకు లాగాల్సి వచ్చింది. ఊహించని విధంగా ఒక్కసారిగా కంటి రెప్పపాటులో బస్సు దూసుకు రావడంతో ప్రయాణీకులు ఎక్కడి వారు అక్కడ భయాందోళనలతో పరుగులు తీశారు. వేలాది మంది ప్రయాణీకులతో నిత్యం రద్దీగా ఉండే పిఎన్ బస్‌స్టేషన్లో జరిగిన ఈ సంఘటన నుండి బయటపడిన వారు ...కళ్లెదుట జరిగిన ఘోరాన్ని వివరిస్తూ వణికిపోయారు. ఘటనకు బాధ్యుడైన ఆర్‌టిసి డ్రైవర్ ప్రకాశం పోలీసుల అదుపులో ఉన్నాడు. ఓవైపు రక్తపు మడుగులో రెండు మృతదేహాలు, తీవ్ర గాయాలపాలై కొన ఊపరితో కొట్టుమిట్టాడుతూ ఆర్తనాదాలు చేస్తున్న చిన్నారి ఆయాన్ష్, తీవ్ర గాయాలతో కేకలు వేస్తూ పడి ఉన్న మరో ఇద్దరితో ఆ ప్రాంతంలో ఏం జరుగుతుందో కొద్దిసేపు అర్థంకాని పరిస్థితి నెలకొని గందరగోళం ఏర్పడింది. ఘటన అనంతరం బస్టాండ్‌లో కొద్దిసేపు ఆర్‌టిసి సర్వీసులు ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయి. వివరాలు సేకరించిన తర్వాత ప్రమాదానికి కారణమైన బస్సును ఆర్‌టిసి షెడ్‌కు తరలించారు. ఆర్‌టిసి ఉన్నతాధికారులు, సిబ్బంది, కృష్ణలంక సిఐ దుర్గారావు నేతృత్వంలో పోలీసు, సెక్యూరిటీ సిబ్బంది ఘటన జరిగిన ప్రాంతం మొత్తాన్ని యధావిధిగా పునరుద్ధరించారు. రక్తపు మడుగులను క్లీన్ చేయించారు. దెబ్బతిన్న ఫర్నీచర్‌ను తొలగించారు. అనంతరం బస్సు సర్వీసులను యధావిధిగా పునరుద్ధరించారు. సంఘటన ప్రాంతాన్ని ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు, పలువురు ఇడిలు, ఎన్‌టిఆర్ జిల్లా ప్రజారవాణా అధికారి (ఆర్‌ఎం) ఎం.యేసుదానం, ఇతర పోలీసు ఉన్నతాధికారులు పరిశీలించారు. ఘటనకు దారితీసిన పరిస్థితులను సంబంధిత అధికారులు, స్థానిక ప్రయాణీకులను అడిగి తెలుసుకున్నారు.

వీరయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు ధర్నా

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

విధి నిర్వహణలో ఉండి బస్సు ప్రమాదంలో మరణించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఎడ్లపల్లి వీరయ్య కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం విజయవాడ ప్రభుత్వాస్పత్రి మార్చురీ వద్ద సిఐటియు ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో ఉన్న వీరయ్య మృతదేహాన్నిసిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి అజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు సందర్శించి నివాళు లర్పించారు. కార్మికుడి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి సానుభూతి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మృతుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బస్సు ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం రావిపాడుకి చెందిన ఎడ్లపల్లి నాగేశ్వరరావు, నాగమ్మ ఏకైక కుమారుడు వీరయ్య అని తెలిపారు. ఫిట్‌నెస్ లేని బస్సులను తొలగించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. హర్ష మ్యాన్ పవర్ కాంట్రాక్ట్ సంస్థ ద్వారా పనిచేస్తున్న వీరయ్యకు నెలకు రూ.8 వేలు మాత్రమే వేతనం ఇస్తున్నారని, కానీ మరణించిన కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయటానికి ఆ సంస్థ సిద్ధం కాకపోవటం దుర్మార్గమని అన్నారు. మూడేళ్ల నుండి పనిచేస్తున్నా పట్టించుకోవడంలేదని విమర్శించారు. చాలీ చాలని వేతనాలతో కాంట్రాక్ట్ కార్మికులు జీవితాలను నెట్టుకొస్తున్నారని అన్నారు. చట్ట ప్రకారం వారికి కనీస వేతనాలు, సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మరణించిన కార్మికుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఎం.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌క్లిక్ ఎఫ్ఐఆర్ ప్రతులు దహనం

గుడ్లవల్లేరులో...

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఢిల్లీ రైతు పోరాటాలను కవర్ చేసిన న్యూస్ క్లిక్ పత్రిక సంపాదకులు ప్రబీర్ పురస్కయాపై ఢిల్లీ పోలీసులు పెట్టిన ఎఫ్ఐఆర్ కాపీని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు ఆధ్వర్యంలో అంగలూరు గ్రామ కౌలు రైతు సంఘం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వెలగ చెట్టు సెంటర్ లో సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ దేశవ్యాప్తగా ప్రజా ఉద్యమాలను రైతు ఉద్యమాలను నేర పూరితంగా అభివర్ణిస్తూ, ఎఫ్ఐఆర్ నమోదు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు బి.వి. శ్రీనివాసరావు, కౌలు రైతు సంఘం మండల గౌరవా ధ్యక్షులు మామిడి బాబూరావు, గ్రామ కార్యదర్శి చిలుముల కష్ణ, కమిటీ సభ్యులు ,నాయకులు మామిడి నాగబాబు, మామిడి ఏడుకొండలు, పంగా సందీప్,చిలుముల రాములు, చిలుముల లక్షణుడు, చిలుముల రామారావు, నత్తా వెంకటేశ్వరరావు, మామిడి గోపాలకష్ణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా గుడివాడ కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో అక్రమంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని నిరశిస్తూ ఎఫ్ఐఆర్ కాపీలను దహనం చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో సోమవారం నిరసన కార్యక్రమం గుడివాడ కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అక్రమంగా న్యూస్ క్లిక్ ఎడిటర్స్ పై తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సిఐటియు పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు, ఐద్వా కార్యదర్శి పి రజిని, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోరలమల్లి వెంకటేశ్వరరావు, సిపిఎం పార్టీ నాయకులు ఆర్ కొండ, ఏసు పాదం, గంగారెడ్డి నాగరాజు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లి మండల కేంద్రంలో రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో ఎఫ్ ఐ ఆర్ కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కష్ణా జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి నాగేశ్వరరావు , సిఐటియు జిల్లా నాయకులు పరుచూరి ధనశ్రీ, మాజేటి శివ శ్రీనివాసరావు, బంటుమిల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు మలిశెట్టి శివరాం ప్రసాద్, లంకదాసుల అజయ్ ఘోష్, రైతు సంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్దన్ రావులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక ,ప్రజా వ్యతిరేక విధానాన్ని ఖండించారు. కత్తివెన్ను మండల రైతు సంఘం అధ్యక్షులు పట్టపు ఏసుబాబు , రైతులు జన్యువుల కన్నారావు, గౌరిశెట్టి వీరబాబు ,బొడ్డు నాగరాజు గౌరిశెట్టి వెంకటనారాయణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** ఎఫ్ఐఆర్‌లో రైతు సంఘాలను చేర్చడం కుట్రలో భాగం అని రైతు సంఘాలు , ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి. గన్నవరం సిపిఐ కార్యాలయం ఎదురుగా జాతీయ రహదారిపై ఎఫ్ఐఆర్‌లో రైతు సంఘాలను చేర్చటం తో నిరసనగా ఎఫ్ఐఆర్ పత్రాలను దహనం చేశారు. కార్యదర్శి పెద్ద వాసుదేవరావు, రైతు సంఘం నాయకులు ముక్కమాల ఉమామహేశ్వరవు, కాట్రగడ్డ రామచంద్ర జోషి, కటవరపు విజయరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :** రైతు సంఘాల సమన్వయ సమితి హనుమాన్ జంక్షన్ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం న్యూస్ క్లిక్ యజమాని ప్రబీర్ పురకాయస్థ పై పెట్టిన ఎఫ్ఐఆర్‌లో సంయుక్త కిసాన్ మోర్చాకు చెందిన రైతు నేతలను చేరుస్తూ చేసిన ఆరోపణలను తొలగించాలని, మన రాష్ట్రంలోని విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను కు వ్యతిరేకంగా కార్మిక వర్గం చేపట్టిన పోరాటం వెయ్యి రోజులు అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకో కపోవడం నిరసిస్తూ సోమవారం హనుమాన్ జంక్షన్ లైన్స్ క్లబ్ దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైతు నేతలు క్లిక్ న్యూస్ కేసు ఎఫ్ఐఆర్ ప్రతులను దగ్ధం చేశారు. రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి నేతలు, ఆళ్ళ వెంకట గోపాలకష్ణరావు, మండల సిపిఎం నాయకులు బేతా శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దయాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గుడివాడలో...

బంటుమిల్లిలో..

హనుమాన్‌జంక్షన్‌లో...

8న మినీ జాబ్ మేళా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ బుధవారం మచిలీపట్నంలో నోబెల్ కళాశాల ఎదు రుగా ఉన్న ఉపాధి కల్పన కార్యాలయం అవరణలో మినీ జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉపాధి కల్పన ఉమ్మడి జిల్లాల ఇంఛార్జి అధికారి దేవరపల్లి విక్టర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఇన్నోవా కంపెనీలో (1)ఎస్బిఐ క్రెడిట్ కార్డ్స్, ఫోన్ పే (2) అపోలో ఫార్మసీ కంపెనీల్లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని పదవ తరగతి,ఐటీఐ, డిప్లొమా ఇన్ మెకానిక్స్, ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18 సంఎఎలు నుండి 35 సంవత్సారాల లోపు నిరుద్యోగులు బయోడేటా, ధవ పత్రాలు జిరాక్స్ కాపీలు,ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూలకి హాజరుకావాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు 12 వేల నుండి 25 వేల వరకు వేతనం లభిస్తుంది అని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు www.http:// www.ncs.gov.in వెబ్సైట్ లో వివరాలను నమోదు చేసుకోగలరు అని తెలిపారు. వివరాలకు 8142416211 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-పమిడిముక్కల : వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించటంలో ముందుందని పమిడిముక్కల మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గంజల సీతారామయ్య అన్నారు. సోమవారం మండలం అభివద్ధి కేంద్రంలో పమిడిముక్కల మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామాలన్నిటికీ తాగునీరు, కరెంటు, వైద్యం, విద్య అందిస్తున్నామన్నారు. జగనన్న కాలనీలో నిర్మాణాలు పూర్తి అవుతున్నాయని హౌసింగ్ ఎయ్యి భవాని ప్రసాద్ అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నామని వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అఖిల, కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మెరుగు బాలాజీ అన్నారు. నాణ్యమైన విద్యను అందించడానికి కషి చేస్తున్నామని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. ఈ సమావేశంలో కష్ణాపురం పశువైద్యాధికారి ఈశ్వర్, మండల అభివద్ధి అధికారి విటల్ పాల్, అగ్నిపర్ గ్రామ సర్పంచ్ మణిరాజ్, హనుమంతపురం గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు, మంటాడ గ్రామ సర్పంచ్ నందమూరి వీరమ్మ, ఎంపీటీసీ సభ్యులు గురువింద పల్లి వంశీ పాల్గొన్నారు.

ఛార్జీల పెంపుతో సామాన్యులపై భారం : యార్లగడ్డ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : సామాన్యులకు శాపంగా జగన్ ప్రభుత్వ పాలన మారిందని, తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు, మూడుసార్లు ఆర్టీసీ చార్జీలు పెంచి మోయలేని భారం మోపారని యార్లగడ్డ వెంకట్రావు విమర్శించారు. ఆరుగొలను, పెరికీడు, కె.సీతారాంపురం టీడీపీ పార్టీ గ్రామ కమిటీల అధ్వర్యంలో సోమవారం నిర్వహించిన భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరనుందో తెలియజేతూ భవిష్యత్తు గ్యారంటీ బాండ్లను అందజేశారు. ఆరుగొలనులో జనసేన నాయకులు యార్లగడ్డ వెంకట్రావును కలసి సంఘీభావం తెలిపారు. జనసేన మండల అధ్యక్షుడు వడ్డి శివనాగేశ్వరరావు, షేక్ అహ్మద్, వీరం వినయ్, సుంకర అర్జున్ తదితరులు యార్లగడ్డతో పాటు గ్రామాల్లో నిర్వహించిన పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం యార్లగడ్డ వెంకట్రావు సమక్షంలో పలువురు వైసీపీ నాయకులు టిడిపిలో చేరి కండువా కప్పుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులు బేతా శేషుకుమార్, రాజులపాటి శ్రీనివాసరావు, చెన్నుబోయిన నాగరాజు మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యార్లగడ్డ వెంకట్రావు

మాట్లాడుతున్న సుబ్బరావమ్మ

15న ప్రజారక్షణ భేరి సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : సిపిఎం ఆధ్వర్యంలో విజయవాడలో ఈనెల 15వ తేదీన జరగనున్న ప్రజారక్షణ భేరీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు బాపులపాడు మండల కమిటీ అధ్యక్షులు బేత శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం బాపుల పాడు మండల కమిటీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుబ్బారావమ్మ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మిక హక్కుల హరిస్తూ, కార్మిక చట్టాన్ని కుదిస్తూ స్కీము వర్కర్లుల బడ్జెట్లో నిధులు తగ్గిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు భేత శ్రీనివాసరావు, సిఐటి మండల కార్యదర్శి నల్లి ఆంజనేయులు, బిల్డింగ్ అధ్యక్షులు కార్యదర్శి రాజనాల సురేష్, ఆశా నాయకురాలు రాధిక జ్యోతి, అంగన్వాడి, ఆశ పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ రిపేరుపై ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఈనెల 15 నుండి ఆత్కూరు స్వర్ణ భారతి ట్రస్టులో 45 రోజులపాటు ఆధునిక పరికరాల సహాయంతో నూతనంగా నెలకొల్పిన ల్యాబ్ నందు సెల్ అండ్ మొబైల్ ఫోన్ రిపేరు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అన్ని రకాల సెల్ఫోన్లకు సంబంధించిన రిపేరు నేర్పుతామని, 10వ తరగతి చదివి 18 సంవత్సరములు పైబడిన వారు అర్హులన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు 9347897922 నెంబరును సంప్రదించాలన్నారు.

'స్పందన' అర్జీలు సకాలంలో పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల నుండి అందే స్పందన అర్జీల పట్ల అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ పెద్ది రోజా, మచిలీపట్నం ఆర్డిఓ ఎం వాణి, జడ్పీ సీఈవో జ్యోతిబసులతో కలిసి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి విజ్ఞాపన పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రజలు వివిధ ప్రాంతాల నుండి ఎంతో శ్రమకోర్చి వ్యయ ప్రయాసలతో జిల్లా కేంద్రానికి వస్తున్నారని స్పందన అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి సానుకూలంగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ, డ్వామా పిడిలు పి ఎస్ ఆర్ ప్రసాద్, జీవీ సూర్యనారాయణ, డిపిఓ నాగేశ్వర్ నాయక్,ముడా విసి రాజ్యలక్ష్మి, డీఈవో తహేరా సుల్తానా, డి ఎస్ ఓ పార్వతి, పంచాయతీరాజ్ ఎస్ఈ విజయ్ కుమారి, ఐసిడిఎస్ పిడి సువర్ణ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

శిథిలావస్థలో వాటర్ ట్యాంక్

- స్థానికుల్లో భయాందోళనలు
- విన్నవించినా స్పందన కరువు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : బాపులపాడు మండలం పెరికిడు గ్రామం రామాలయం రోడ్డులోని వాటర్ ట్యాంక్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ట్యాంక్ లోపల శుభ్రం చేసేందుకు లేకుండా ఇనుప కడ్డీలు విరిగిపోయి ఇనుప చువ్వలు బయటకు వచ్చాయి. పే కప్పు పెచ్చులు ఉడిపోవడంతో పడిపోయేందుకు సిద్ధంగా ఉంది. దీనిని తొలగించి దాని స్థానంలో కొత్త వాటర్ ట్యాంకును నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. 40 వేల లీటర్ల సామర్థ్యం గల ఈ వాటర్ ట్యాంక్‌ను దాదాపు 23 సంవత్సరాల క్రితం నిర్మించారు. ప్రస్తుతం ఇది శిథిలావస్థకు చేరడంతో ఈ ట్యాంకు ద్వారా 20వేల లీటర్ల నీరు మాత్రమే గ్రామస్తులకు నీటి సరఫరా చేస్తున్నారు. దీని ద్వారా పెరికిడు గ్రామంలోని సుందరయ్య కాలనీ, ఆదినారాయణ కాలనీ, జే రమేష్ కాలనీ, కే.సీతా రామపురం రోడ్ వరకు కుళాయి ద్వారా నీటి సరఫరా జరుగుతోంది. గత కొంతకాలంగా నుంచి ఇది పూర్తిగా శిథిలావస్థకు చేరింది. పెచ్చులు ఊడిపోయాయి, పగుళ్లు ఏర్పడ్డాయి, పడిపోయేందుకు సిద్ధంగా ఉన్నది. ఈ వాటర్ ట్యాంక్ నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని పలు వురు చెబుతున్నారు. నిత్యం జనసంచారం మధ్యన ఉండే ట్యాంక్ శిథిలావస్థకు చేరినప్పటికీ అధికారులు ట్యాంక్ తీసివేసేందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు.

శిథిలావస్థకు చేరిన ట్యాంక్

గాయపడిన మధ్యాహ్న భోజనం కార్మికురాలిని ఆదుకోండి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జి కొండూరు మండలం వెలగలేరు గ్రామ ఎంపిపి పాఠశాలలో వంట చేస్తుండగా ప్రమాదం జరిగి తీవ్రంగా గాయపడిన మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలు పత్తికాయల ద్రాక్షాయణికి వైద్య సహాయం అందించాలని కోరుతూ ఎన్‌టిఆర్ జిల్లా విద్యాశాఖాధికారికి ఎ.పి.మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ నేతలు సోమవారం వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.పార్వతి, ఎన్‌సిహెచ్.సుప్రజ ఈ మేరకు వినతిపత్రం అందించారు. ద్రాక్షాయణి పదిహేనేళ్లుగా మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్నారని, అక్టోబర్ 30న స్కూల్‌లో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తూ గ్యాస్ లీకై అగ్ని ప్రమాదం జరిగిందని తెలిపారు. ఈ ప్రమాదంలో ద్రాక్షాయణి రెండు కాళ్ళు, చేతులు తీవ్రంగా కాలిపోయి గుంటూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతోందని తెలిపారు. ఈ విధంగా ప్రమాదాల్లో గాయపడిన మధ్యాహ్న భోజన పథకం కార్మికులందరికీ మెడిక్లెయిమ్ ఇన్స్యూరెన్స్ సౌకర్యం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

సర్వే బృందాలకు ఆస్తి ధృవీకరణ పత్రాల నకళ్లు : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : సమగ్ర సర్వేలో భాగంగా గ్రౌండ్ ట్రూతింగ్ కు నోటీసులు జారీ చేసే సమయంలో సంబంధిత యజమానులు అందుబాటులో ఉండి ఆస్తి ధృవీకరణ పత్రాల నకళ్ళను సర్వే టీంకు అందజేసి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రౌండ్ ట్రూతింగ్‌కు నోటీసులు ఇప్పటికే జారీ చేయడం జరిగిందని కలెక్టర్ డిల్లీరావు ఆ ప్రకటన తెలిపారు.

8, 9,10 తేదీల్లో కృష్ణాజిల్లాలో ప్రజారక్షణ భేరి బస్సు యాత్రలు

(మొదటి పేజీ తరువాయి)

మందసలో ప్రారంభమైన బస్సు యాత్ర కలిదిండి మీదుగా గురువారం మధ్యాహ్నం ఒంటిగంటకు గుడివాడ చేరుకుంటుందని, జిల్లా కేంద్రం మచిలీపట్నం వరకు సాగుతుందన్నారు. ఈ యాత్ర సందర్భంగా సాయంత్రం నాలుగు గంటలకు గుడివాడలో, ఆరు గంటలకు మచిలీపట్నంలో బహిరంగ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10వ తేదీ ఉదయం ఏడు గంటలకు చల్లపల్లి అమర్‌నగర్‌వద్ద అమరస్థూపం వద్ద జమీందారీ వ్యతిరేక భూపోరాటంలో ప్రాణాలర్పించిన దివిసీమ అమరవీరులకు నివాళులర్పించి బస్సు యాత్ర ప్రారంభమవుతుందని చెప్పారు. పామర్రు మీదుగా ఉయ్యూరు చేరుకుంటుందన్నారు. శుక్రవారం 12 గంటలకు ఉయ్యూరు, సాయంత్రం నాలుగు గంటలకు తాడిగడపలో బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు తెలపారు. అనంతరం బస్సు యాత్ర విజయవాడకు చేరుకుంటుందని తెలిపారు. ఈనెల 15వ తేదీన విజయవాడలో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.రఘు, మాదల వెంకటేశ్వరరావు, కళ్ళం వెంకటేశ్వరరావు, వీరమాచనేని జ్యోతి, టి.వి.లక్ష్మణస్వామి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.పవన్‌కుమార్, పార్టీ మండల కార్యదర్శి బి.రాజేష్, మండల కమిటీ సభ్యులు సజ్జా బాలగంగాధర్, బి.కీర్తి తదితరులు పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

సమస్యలను త్వరగా పరిష్కరించండి : విఎంసి కమిషనర్

ప్రజాశక్తి–విజయవాడ : సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. సోమవారం విఎంసిలోని కమాండ్ కంట్రోల్‌రూమ్‌లో స్పందన కార్యక్రమం జరిగింది. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను కమిషనర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...ప్రజలు తీసుకొస్తున్న అర్జీల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేసి, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమంలో సమస్యలపై అర్జీలను అందించాలని కమిషనర్ కోరారు. అడిషనల్ కమిషనర్ కె.వి సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ రత్నావళి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) రోహిణి, డిప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్ సిరన్ రాయ్, చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ రావు, డిప్యూటీ కమీషనర్ (రెవిన్యూ) వెంకటలక్ష్మి, ఏ డి హెచ్ శ్రీనివాస్, ఏ ఓ నరసింహ మూర్తి పాల్గొన్నారు.

రోడ్లను అందంగా తీర్చిదిద్దండి : దినకర్

ప్రజాశక్తి-విజయవాడ : నగర పరిధిలోని రహదారులను అందంగా తీర్చిదిద్దడానికి అధికారులు చర్యలుతీసుకోవాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. సోమవారం అడిషనల్ కమీషనర్ (ప్రాజెక్ట్స్) కే.వి.సత్యవతి, అసిస్టెంట్ హెల్త్ ఆఫీసర్ సురేష్‌తో కలిసి గన్నవరం ఎయిర్పోర్ట్ కారిడార్ పనుల పారిశుద్ధ నిర్వహణ పరిశీలించారు.

ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని విద్యా నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశమందిరంలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలున్న చిన్నారులకు, సమ్మిళిత విద్య రిసోర్స్ పర్సన్లకు, స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్లకు కలెక్టర్ ట్యాబ్‌లు అందించారు. ఈకార్యక్రమంలో సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు, సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ ఎల్.వెంకటేశ్వరరావు, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ సదారత్ పాల్గొన్నారు.

దీపావళి సామాగ్రి విక్రయ ప్రదేశాల్లో జాగ్రత్తలు తీసుకోండి

సబ్ కలెక్టర్ అదితిసింగ్, డిసిపి విశాల్ గున్ని ఆదేశం

ప్రజాశక్తి-విజయవాడ : దీపావళి పండుగ సందర్భంగా ఎలాంటి దుర్ఘటనలు జరుగకుండా ముందస్తుగా అన్ని శాఖల సమన్వయంతో తగిన చర్యలు తీసుకోవాలని విజయవాడ సబ్ కలెక్టర్ అదితి సింగ్, డిసిపి విశాల్ గున్ని అధికారులను ఆదేశించారు. పోలీస్, రెవెన్యూ, ఫైర్, ఎలక్ట్రిసిటి, మునిసిపల్, హెల్త్ శాఖల అధికారులతో దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా విక్రయ ప్రదేశాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముందస్తు చర్యలపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం బాణా సంచా విక్రయ షాప్‌లను వారు పరిశీలించారు. ఈ సమావేశంలో ఎసిపిలు డాక్టర్ కె.హనుమంత రావు , భాస్కరరావు, సి.హెచ్ రవికాంత్, సి.హెచ్. శ్రీనివాసరావు, జిల్లా ఫైర్ అధికారి శంకరరావు , ఎలక్ట్రిసిటీ ఎస్ఇ పి.శ్రీధర్ పాల్గొనారు.

స్పందనలో 106 అర్జీలు

ప్రజాశక్తి-విజయవాడ : సోమవారం కలెక్టర్ కార్యాలయ శ్రీ పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో జరిగిన జగనన్నకు చెబుదాం–స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్, డీఆర్‌వో ఎస్‌వీ నాగేశ్వరరావు వినతులను స్వీకరించారు. మొత్తం 106 అర్జీలు వచ్చాయి.

దివాలి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఉన్న కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం స్వచ్ఛ దివాళి...సుభ దీవాళి' పోస్టర్‌ను విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కె.వి.సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ రత్నావళి, డిప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్ సిరన్ రాయ్, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాస్, చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, పంజాగుట్ట కు చెందిన తుమ్మల రజనీకాంత్ (తండ్రి) పూర్ణ చంద్రరావు పేరుతో గల పాస్ పోర్ట్ పోయినది. 2018 సంవత్సరం లో హైదరాబాద్ పాస్ పోర్ట్ కార్యాలయం వారు జారీ చేసిన పాస్ పోర్ట్ నెంబర్ **R5967195** గల పాస్ పోర్ట్ పొందినది. తుమ్మల రజనీకాంత్ ఇటీవల విజయవాడ బంధువుల ఇంటికి వచ్చాడు. ది. 03.11.2023 వ తేదీన విజయవాడ లో బెంజ్ సర్కిల్ వైపు నుండి బైక్ పై బస్టాండ్ వైపు వస్తుండగా, కృష్ణలంక సమీపంలో బైక్ కవర్‌లో గల పాస్‌పోర్ట్ మార్గమధ్యలో పోయినది. పైపేరుతోగల పాస్‌పోర్ట్ దొరికినవారు **7013779691** కు సమాచారం అందించగలరు.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
విజయవాడ బ్రాంచి ఆఫీసులు -
-బోడెమ్మ హోటల్ ప్రక్కన, బి ఆర్ పి రోడ్, 1 టౌన్.
-శ్రీ కృష్ణ నిలయం, బ్యాంక్ఆఫ్ బరోడా పైన, ఏలూరు రోడ్డు, గవర్నర్‌పేట.
- జమ్మిచెట్టు సెంటర్, మోడరన్ అకాడమీ కాలేజి ప్రక్కన, మొఘల్‌రాజపురం.
- # 43-144-5, ఫస్ట్‌ఫ్లోర్, పైపులరోడ్డు, రామాలయం గుడి ఎదురు, అజిత్‌సింగ్‌నగర్. ఫోన్ : 9121591614

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-11-2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 855.21 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వేంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
VIJAYAWADA AREA CELL NO- 9492934845

ప్రకటన

మహారాజశ్రీ ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, మచిలీపట్నంలో

SCOP No.05/2023

మధ్య :
వడ్లాని సునీత ...పిటీషనర్
మరియు
మెస్సర్స్ యల్.ఐ.సి. ఆఫ్ ఇండియా, మచిలీపట్నం ...రెస్పాండెంట్

పై దావాలోని పిటీషనరు వారి తల్లిదండ్రులు వడ్లాని సత్యవతి, వడ్లాని కృష్ణ గారు మృతి చెందినందు వలన పిటీషనర్ వారికి ఏకైక వారసురాలైనందున, వడ్లాని సత్యవతి గారికి యల్.ఐ.సి పాలసీ 677015656 ద్వారా రావలసిన మొత్తము షుమారు రు.62,500/–లకు సక్సేషన్ సర్టిఫికెట్ కొరకు పై కోర్టు వారి ముందు దాఖలు చేసియున్నారు. కావున ది.24–11–2023 న. ఉదయం గం.10–30 లకు పై కోర్టు వారి ముందు ఎవరికైనా వడ్లాని సునీతకు వారసత్వపు సర్టిఫికెట్ యిచ్చుటలో అభ్యంతరములు వున్న యెడల పై కోర్టు వారికి తమ అభ్యంతరములు తెలుపుకొనవలెను.

(కోర్టు అనుమతితో)

మచిలీపట్నం
ది.06–11–2023

కోట మెహర్ ప్రసాద్,
పిటీషనర్ తరపున అడ్వకేట్,
మచిలీపట్నం.

IN THE COURT OF THE HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE AT :: VIJAYAWADA

I.P.No. 45 of 2020

Between:
Pottabathina Kavitha ...Petitioner
AND
Mahankali@Bujji & 11 Others ... Respondents

To,
Respondent No. 5.
Osuri Durga Prasad, Son of Not Known, aged about 35 years, Resident of D.No:9-3/4, Yanamalakuduru, Krishna Dist. Mobile No:9030624379.
Respondent No.7.
Vasu, Son of Not Known, aged about 38 years, Resident of D.No:41-28/3-20, Balaji Nagar, Krishna Lanka, Vijayawada-13. Mobile No:9951282555.
Respondent No.10.
Lakshmi, Wife of Bodhu Kola Vijay, aged about 28 years, Resident of D.No:41-30/7-19, Sai Baba Temple Road, Krishna Lanka, Vijayawada-13. Mobile No:9493903536
Respondent No.11.
Silarapu Rani, Wife of Not Known, aged about 55 years, Resident of D.No:41-29/5-49, Mallela Tirupathaiah St,Ranigari Thota, Krishna Lanka, Vijayawada-13.

Please take notice that the above I.P. had filed by the petitioner and the Hon 'ble court ordered notice to you and posted the I.P. to 16.11.2023 for your appearance. So you are hereby requested to appear before the above Hon'ble Court on 16.11.2023 at 10.30 A.M., in person or through your advocate , failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble Court dated 19.10.2023)

Puli. Srinivasa Rao,
Advocate,
41-20/5-55, Kalpana Prints Road, Krishna Lanka, Vijayawada-520013
9553527999

IN THE COURT OF II ADDL.JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA

O.S.No.1570/2022

Between:-
CANARA BANK NIDAMANURU BRANCH, VIJAYAWADA. ...Plaintiff
And
SHAIK SHAMSHUDDIN
PROP:JAMEEL TYRE WORKS ...Defendant

Defendant:- Kaluva Kishore Kumar, S/o. Late Narshimulu, residing at D.No.5-50, CSI Church Road, Enikepadu, Vijayawada-521108, Krishna District.

Please take Summons that the above Suit is filed against you and the same is posted on 16-11-2023 for your appearance. Therefore you are hereby directed to appear on 16-11-2023 at 10-30 A.M, either in person or through your Advocate before the Honourable Court and in default the matter will be dicided exparte.

(BY ORDER OF THE HONOURABLE COURT)

MD.HAYAD B.Com.,B.L., ADVOCATE
#41-9-18, L.R.K.Towers, SF-2, 2nd Floor, Ramalayam Street, Naidupeta, Krishna lanka, Vijayawada-13.

మహారాజశ్రీ ఒంగోలు ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

M.V.O.P NO: 206/2022

తప్పెట్ల రమేష్ .... పిటిషనరు
వర్సెస్
మండవ రాజేంద్రబాబు వగైరా .... రెస్పాండెంట్లు

To
R3) ది వైస్ చైర్మన్ కం మేనేజింగ్ డైరెక్టర్
ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ
పండిట్ నెహ్రూ బస్టాండ్, విజయవాడ

యీనెంబర్‌లో పిటిషనర్ మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచుండుట చేత పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు జారీ చేయు లాగు తేదీ 22.11.2023 కి వాయిదా వేసీనారు కావున మీరు పై తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొవలసినది లేనియెడల మీ పరోక్షం నందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
కొమ్మనబోయిన పిచ్చయ్య
పిటిషనరుతరపు న్యాయవాది
ఒంగోలు, ప్రకాశం జిల్లా

IN THE COURT OF II ADDL.JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA

O.S.No.1168/2019

Between:-
CANARA BANK ERSTWHILE SYNDICATE BANK, BUCKINGHAMPET BRANCH, VIJAYAWADA. ...Plaintiff
And
SHAIK SHAMSHUDDIN
PROP:JAMEEL TYRE WORKS ...Defendant

Defendant:- Shaik Shamshuddin S/o.Shaik Ismail, Proprietor: Jameel Tyre Works, Shop at Door No.27-38-2, Gopala Krishnaiah Road, Ram Mohan Library, Bandar Road, Governorpet, Vijayawada-02

Please take Summons that the above Suit is filed against you and the same is posted on 27-12-2023 for your appearance. Therefore you are hereby directed to appear on 27-12-2023 at 10-30 A.M, either in person or through your Advocate before the Honourable Court and in default the matter will be dicided exparte.

(BY ORDER OF THE HONOURABLE COURT)

MD.HAYAD B.Com.,B.L., ADVOCATE
#41-9-18, L.R.K.Towers, SF-2, 2nd Floor, Ramalayam Street, Naidupeta, Krishna lanka, Vijayawada-13.

IN THE COURT OF II ADDL.SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA

I.P.No.14/2023

Between:-
SHAIK ABDUL RAHAMAN ...Petitioner
And
ATTULURI VENKATA NARAYANA AND 16 OTHERS ...Respondants

3rd Respondent- Surapaneni Prakasa Rao, Father's name not known to the petitioner, residing at Road No.1, Venkateswara Nagar, Alayam Apartment, Opp:Layola College, Vijayawada, N.T.R. District.
5th Respondent- Sd.Azargaralli, Father's name not known to the petitioner, residing at 4th road, 4th Cross, Desposal Masjeed, Opp: Auto Nagar, Vijayawada-8. NTR Dist.

Please take Summons that the above Suit is filed against you and the same is posted on 11-12-2023 for your appearance. Therefore you are hereby directed to appear on 11-12-2023 at 10-30 A.M, either in person or through your Advocate before the Honourable Court and in default the matter will be dicided exparte.

(BY ORDER OF THE HONOURABLE COURT)

MD.HAYAD B.Com.,B.L., ADVOCATE
#41-9-18, L.R.K.Towers, SF-2, 2nd Floor, Ramalayam Street, Naidupeta, Krishna lanka, Vijayawada-13.

AMRITA SAI INSTITUTE OF SCIENCE AND TECHNOLOGY (AUTONOMOUS)
Approved by AICTE, New Delhi
Permanently Affiliated to JNTU Kakinada, SBTET AP
Amrita Sai Nagar, Paritala, Kanchikacherla (MD), Krishna (Dt.)
Web: www.amritasai.org.in; Mail: asist@amritasai.org.in
Toll Free 1800 1212 369, 9948230222, 9490797539
ACCREDITED BY NAAC with 'A' Grade

PGECET 2023 SPOT & CAT-B ADMISSIONS

There are few vacancies for Institutional Spot Admissions for the year 2023-24.

Candidates who have not taken admission so far and desirous for admission in M. Tech (CSE, SE, PE, VLSI&ES, DECS) have to attend the institutional spot admissions on or before 08/11/2023 i.e, Wednesday in the college with all the original certificates. Seats will be allotted as per the norms of the Convener A.P-PGECET-2023 (Admissions). Candidates admitted under spot admission are not eligible for Tuition Fee Reimbursement.

Date:05/11/2023
Sd/-
Secretary & Correspondent

ఖరీఫ్ ధాన్యం సేకరణకు ఏర్పాట్లు : జెసి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఖరీఫ్‌లో 2023 -24 సంవత్సరానికి జిల్లాలో ధాన్యం సేకరణ వచ్చేవారం ప్రారంభం కానున్నదని, ఇందుకోసం పటిష్టవంతమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తెలిపారు. 2023- 24 ఖరీఫ్లో ధాన్యం సేకరణ పై ఆర్డీవోలు, తాసిల్దార్లు, సివిల్ సప్లై, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా, కోపరేటివ్ అధికారులకు అవగాహన సదస్సు సోమవారం జడ్పీ కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సదస్సులో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది ధాన్యం సేకరణకు టార్గెట్ సమస్య లేదని అన్నారు. గ్రామసభలు నిర్వహించి ధాన్యం సేకరణ విధానాలపై రైతులకు ముందుగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని, ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం సేకరణలో రైతుల సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, రైతులు మిల్లర్ల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని, ఏవైనా సమస్యలు ఉంటే రైతులు డయల్ యువర్ జెసి నంబర్ కు కాల్ చేయాలన్నారు. సివిల్ సప్లై డి ఎం ఏ. శ్రీధర్ మాట్లాడుతూ ఏడాది ఖరీఫ్ లో ధాన్యం మద్దతు ధరలు గ్రేడ్ -ఎ రకం దాన్యం క్వింటాలు రు. 2203, కామన్ రకం క్వింటాలు రు.2183గా ప్రభుత్వం నిర్ణయిం చిందన్నారు. రైతులు తమ ధాన్యం విక్రయానికి ముం దుగా తప్ప, తాలు పోత పోసుకొని, మట్టి బెడ్డలు తొలగింపు చేసుకుని మద్దతు ధరలు పొందాలని సూచించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జన్ను రాఘవరావు, ఆర్డీవోలు ఎం వాణి (బందరు), రాజు (ఉయ్యూరు) పద్మావతి (గుడివాడ), జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.పద్మావతి, డీఎస్ఓ వి.పార్వతి పాల్గొన్నారు.

ఓటరు లిస్టు వెరిఫికేషన్ పట్ల అప్రమత్తంగా ఉండండి

ప్రజాశక్తి ఘంటసాల : ఓటరు లిస్టు వెరిఫికేషన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పేర్కొన్నారు. కొడాలిలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామివారి కళ్యాణ మండపంలో సోమవారం సాయంత్రం టీడీపీ బూత్ లెవల్ ఏజెంట్లు, కుటుంబసారధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలి మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం టీడీపీ సానుభూతి పరుల ఓట్లను తొలగించేలా టార్గెట్ పెట్టిందన్నారు. ఫాం-7 వారికి సంబంధించిన వ్యక్తుల పేర్లతో అప్లై చేయించి ఓట్ల తొలగింపుకు యత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ మధ్య కాలంలో ఓటర్ లిస్టుల పరిశీలనలో ఒకే నెంబర్లో ఎక్కువ ఓట్లు ఉండటం, టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించటం వంటి విషయాలు రాష్ట్ర వ్యాప్తంగా వెలుగులోకి వచ్చాయన్నారు. ప్రతీ బూత్ లెవల్ ఏజెంట్లు ఓటరు లిస్టు వెరిఫికేషన్ విషయ అప్రమత్తంగా ఉండాలన్నారు.

వైసిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-మోపిదేవి : మండల కేంద్రమైన మోపిదేవి రావివారి పాలెం రోడ్డులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ తాతినేని పద్మావతి సోమవారం ప్రారంభించారు. అలాగే ముఖ్యమంత్రి జగన్ ప్రజా సంకల్ప యాత్ర చేపట్టి ఆరేళ్లు పూర్తి అయిన సందర్భంగా కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. మండ‍ల అధ్యక్షుడు గరికిపాటి వెంకటేశ్వరరావు (బుల్లి), దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీరవెంకటే శ్వరరావు, మండల జేఏసీ కన్వీనర్ కోసూరు శివ, నాగమల్లేశ్వరరావు, మండల యూత్ కన్వీనర్ బచ్చు దిలీప్, దివి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అరజా లక్ష్మి తులసి, మోపిదేవి పంచాయతీ సర్పంచ్ నందిగం మేరీ రాణి పాల్గొన్నారు.

'స్పందన'లో ఫిర్యాదుదారులకు న్యాయం : ఎస్పి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కారం చేయాలనే దక్పథంతో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పి.జాషువా అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఎస్పీ పిర్యాదు దారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి సమస్యను ప్రత్యేక కోణంలో నిశి తంగా గమనించి సమస్య పరిష్కారానికి చట్టప రమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. నమ్మకంతో ఫిర్యాదు చేయడానికి వచ్చే ప్రజలకు చట్ట పరంగా న్యాయం అందించడానికి కష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు.

లబ్ధిదారులకు రుణాలు అందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : జిల్లాలో ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు వెంటనే రుణాలు అందించి వారి అభ్యున్నతికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు బ్యాంకర్లను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మాజీ మంత్రివర్యులు మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకటరామయ్య (నాని) జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జయవర్ధన్ లతో కలిసి వివిధ శాఖ అధికారులతో ప్రత్యేక జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల సమితి(డిసిసి)సమావేశం నిర్వహించి డిఆర్‌డిఏ, వ్యవసాయం, మత్స్య శాఖలు, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ టిడ్కోగహాలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదలు, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు మంజూరు చేస్తుందని వారికి ఇప్పటివరకు బ్యాంకుల్లో పెండింగ్లో ఉన్న అన్ని దరఖాస్తులను పరిష్కరించి లబ్ధిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని సూచించారు. బ్యాంకర్ల ప్రవర్తనలో మార్పు రావాలని స్వయం సహాయక సంఘాల మహిళలు బ్యాంకర్లకు ప్రధాన వినియోగదారులని వారి పట్ల గౌరవప్రదంగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో వివిధ బ్యాంకుల్లో ఎస్. హెచ్. జి మహిళలకు చెందిన 680 కోట్ల రూపా యల పొదుపు సొమ్ము ఉందని ఆ మొత్తాన్ని అంతర్గ తంగా వారు రుణాలు తీసుకునే విధంగా ప్రోత్సహిం చాలన్నారు. డిఆర్డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, మత్స్యశాఖ జేడీ శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల అధికారి వెంకట రావు, వ్యవసాయ శాఖ డిడి మనోహర్, ఏపీఎంఐపి పిడి విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్ తదితరులు పాల్గొన్నారు

వంద రోజులు పని కల్పించాలి : ఎండిఒ

ప్రజాశక్తి-ఉంగుటూరు : ప్రతి కుటుంబానికి వంద రోజులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు కల్పించాలని ఎంపీడీవో శేషగిరిరావు అన్నారు. సోమవారం ఎలుకపాడు నాగవరప్పాడు, వెల్దిపాడు, వెన్నుతల గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలలో 317 రకాల పనులను గుర్తించామని, వీటి ద్వారా అర్హులైన అందరికీ వందరోజుల పని ఇప్పిస్తామని, 2024 25 సంవత్సరాల కి సంబంధించిన ప్రణాళి కను తయారు చేశామన్నారు. వెన్నుతల గ్రామ సర్పంచ్ తెల్లాకుల వెంకట రామ్మోహన్ రావు, వెల్దిపాడు, నాగవ రప్పాడు, ఎలుకపాడు గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు

విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణ

ప్రజాశక్తి-ఘంటసాల : శిక్షణా కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఘంటసాల కషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డా. పి. శ్రీలత అన్నారు. సోమవారం ఘంటసాలలోని కృషి విజ్ఞాన కేంద్రంలో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా మహిళలకు చేపలు, రొయ్యలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై రెండు రోజుల నైపుణ్య శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనిషి ఆరోగ్యంగా ఉండటానికి సమతుల్య ఆహారం ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం మహిళలకు రొయ్యల పచ్చడి, ఫిష్ ఫింగర్స్ తయారీ విధానం గురించి చేసి చూపించారు. మత్స్యశాస్త్రవేత్త జె.యశ్వంత్ కుమార్, శాస్త్ర వేత్తలు డా. వి.మంజువాణి, డా.కె.రేవతి, డా. ఎం.వెంకటలక్ష్మి, కష్ణవేణి, డా.నవీన్, దాలిపర్రు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

సమాజ మార్పుకు యువత ముందుకు రావాలి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : సమాజంలో మార్పు కోసం యువత పాత్ర కీలమైందని జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ అద్యక్షులు కష్ణ భాస్కర్ అన్నారు. మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఛాలెంజింగ్ కోచింగ్ సెంటర్ లో జరిగిన సెమినార్ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జన్మించిన రోజు నుండి మరణించే వరకు మన వంతు గా సమాజం కి ఉపయోగ పడాలని అన్నారు. సమాజ సేవ, తల్లి తండ్రి గురువు దీవెనలు పొందిన వారికి జీవితంలో ఎదురు వుండదు అని అన్నారు.బార్ అసోసియేషన్ మాజీ అద్యక్షులు లంకిశెట్టి బాలాజీ అధ్యక్షత న జరిగిన కార్రృమంలో ప్రముఖ వైద్యులు నూరి పర్వీన్, వ్యక్తిత్వ వికాస నిపుణలు ఈక్బల్ హుస్సేన్, జె .సి. షరీఫ్ జోన్, వివిధ అంశలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, పుర ప్రముఖులు, మైత్రి ఫౌండేషన్ సభ్యులు పాల్గోన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికపట్ల అభినందనలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : నేషనల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన కృష్ణా జిల్లా స్థాయి అథెటిక్స్ పోటీలలో తమ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యారని శ్రీ సాయి శ్రీనివాస హైస్కూల్ ప్రిన్సిపాల్ కె.జి.ఎస్. సాయి బాబా తెలిపారు. వంద మీటర్ల పరుగు పందెలో బి. బాబు, 1500 వందల మీటర్ల పరుగు పందెంలో ఎన్. దీపిక, పి. లలితా, కుహులో రె.స్ప జన్‌లు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను, పిఇటి గాంధీని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల అభినందించారు.

పలువురికి ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని కొడాలి గ్రామంలో పలువురిని స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు సోమవారం సాయంత్రం పరామర్శించారు. కొడాలి గ్రామానికి చెందిన వలంటీర్లు పడమటి నవీన్, నాగభూషణం ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడ్డారు. వారిని ఎమ్మెల్యే పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన డొక్కు వరప్రసాద్ అనే వ్యక్తి మతి చెందగా, ఆయన కుమారుడు డొక్కు సంపత్ ను ఎమ్మెల్యే పరామర్శించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు.

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనం నందు సోమవారం నిమ్మకాయల పూర్ణచంద్రరావు జ్ఞాపకార్థం ఆయన కుమార్తె కవుతరం సబ్ రిజిస్టర్ బంగారు లావణ్య సహకారంతో 110 నిరుపేద వద్దులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు తెలిపారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు లైన్ వైపిసి ప్రసాద్, వల్లభనేని వెంకటసుబ్బారావు, చాపరాల బాలాజీ, జంగం మోహన్ రావు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్ల కోసమే ఇసుక డంప్ : వైసిపి

ప్రజాశక్తి-ఉయ్యూరు : టిడ్కో ఇళ్లకోసమే ఉయ్యూరు, గండిగుంటలో ఇసుక డంప్ చేశారని వైసీపీ నాయకులు వెల్లడించారు. ఉయ్యూరు శ్రీనివాస కళాశాల పరిసర ప్రాంతాలతో పాటు గండిగుంటలో పలుచోట్ల ఖాళీ ప్రదేశాల్లో భారీఎత్తున ఇసుక గుట్టలు పోసి వైసీపీ ఇసుక మాఫియా దందా చేస్తుందని మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆరోపణలపై సోమవారం నగరపంచాయతీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఖండించారు. నగరపంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ మాట్లాడుతూ టిడ్కో ఇళ్ల అవసరం కోసం ఖాళీ ప్రదేశాల్లో ఇసుక డంప్ చేశారని, టిడ్కో ఇళ్ల వరకు లారీలు వెళ్లేందుకు అవకాశం, నిల్వచేసేందుకు సరైన సౌకర్యం లేకపోవడం వల్ల దగ్గరలో ఉన్న ఖాళీ ప్రదేశాల్లో నిల్వ చేశారని, వాస్తవాలు తెలుసుకోకుండా బురద జల్లడమే లక్ష్యంగా హడావిడి చేయడం సబబుకాదన్నారు. ఇసుకకు అన్ని అనుమతులు, వర్క్ ఆర్డర్లు ఉన్నాయని వెల్లడించారు. పట్టణపార్టీ అధ్యక్షుడు అబుకలాం పాల్గొన్నారు.

ముగిసిన సాహిత్య, సాంస్కృతిక పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం : భిన్నత్వంలో ఏకత్వ సాధనయే మౌంట్ విద్యాసంస్థల ప్రధాన లక్ష్య మని హైదరాబాద్ ప్రావిన్స్ చైర్మన్ రెవ. బ్రదర్. షైన్ అలెక్స్ అన్నారు. స్థానిక వి. యస్. సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాలలో నాలుగు రోజుల పాటు జరిగిన సాహిత్య, సాంస్కృతిక పోటీలు సోమవారంతో ముగి సాయి. బహుమతి ప్రధానోత్సవ సభలో ఆయన మట్లాడుతూ ఈ పోటీలలో ఐదురాష్ట్రాల నుండి 27 పాఠశాల విద్యార్థులు , విభిన్న ప్రాంతాలు , మతాలు , భాషలు వారు ఒకే వేదిక పై చేరి స్వేచ్ఛా వాతావరణం లో కలసిమెలసి స్నేహపూర్వకంగా 5రోజులు పాటు ఒకరినొకరు సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన పొందడానికి ఎంతగానో దోహదపడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల పూర్వవిద్యార్థి మరియు వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీధర్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యనేర్వడం ఎంతో ఆనందదాయకంగా ఉందనీ, నైతిక, మానవ విలువలతో విద్యాపరంగా ఎదగడానికి ఉపయుక్తంగా ఉందనీ అన్నారు. ఈ వేడుకలో సాంస్కతిక మరియు సాహిత్య విభాగాలలో మౌంట్ పోర్టు స్కూల్ , నాగపూర్ అన్ని విభాగాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరచి సాహిత్య, సాస్కృతికాంశాలలో ఓవరల్ చాంపియన్‌గా నిలిచారు. పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్ టి. యస్. వి. సత్యనారాయణ, పాఠశాల ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్. సంతోష్ కుమార్, పూ ప్రావిన్స్ ప్రొవిన్సియల్ సుపియర్ రెవ. బ్రదర్ జయకో గర్వాసిస్ , హైదరాబాద్ లిటిప్లవర్ ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్. షాజన్ ఆంటోనీ పాల్గొన్నారు.

బహుమతులు పొందిన విద్యార్థులు

రేషన్‌బియ్యం స్వాధీనం

పెనమలూరు : పెనమలూరు నియోజకవర్గం కానూరులో అక్రమంగా నిల్వ ఉంచిన 150 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారుల స్వాధీనం చేసుకున్నారు. కామాక్షి నగర్ లోని గోదాంలో రేషన్ బియ్యం అక్రమ నిల్వలు ఉన్నాయనే సమాచారం మేరకు డిటి భవాని ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి, 300 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అలాగే గంగూరులో ఒక మహిళ వద్ద 4 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఇంగ్లాండ్ జట్టు ప్రాక్టీస్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం, విజయవాడ అర్బన్ : మూలపాడులోని డీవీఆర్, సీపీ క్రికెట్ మైదానాల్లోఈ నెల 13వ తేదీ నుంచి 27 వరకు అండర్ 19 పురుషుల అంతర్జాతీయ క్వాడ్రాంగ్యులర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో భాగంగానే బంగ్లాదేశ్, ఇండియా జట్లు 11వ తేదీన విజయవాడ చేరుకోనున్నాయి. ఇప్పటికే విజయవాడ చేరుకున్న ఇంగ్లాండ్ జట్టు కెప్టెన్ బెన్ మెక్కిన్నీ పర్యవేక్షణలో మూలపాడు స్టేడియంలో సోమవారం ప్రాక్టీస్‌ను ప్రారంభించారు. బిసిసిఐ (భారత క్రికెట్ నియంత్రణ మండలి) ఆధ్వర్యంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఎసిఎ) పర్యవేక్షణలో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్‌లో ఇంగ్లాండ్, బంగ్లాదేశ్, మనదేశం తరపున ఇండియా ఎ, ఇండియా బి జట్లు తలపడనున్నాయి.

నష్టపరిహారం చెల్లించాలని ధర్నా

ప్రజాశక్తి - కంచికచర్ల : ప్రమాదవ శాత్తు బాయిలర్‌లో పడి మృతిచెందిన పోలంకి హరికృష్ణ కుటుంబానికి ఒప్పందం మేరకు చెల్లించాల్సిన సొమ్మును నెలలు గడుస్తున్నా చెల్లించకపోవడంతో పరిటాల న్యూక్రాన్ బ్రిక్స్ కంపెనీ ముందు బాధిత కుటుంబంతో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు కంపెనీ ప్రధాన గేటు వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మతుని భార్య సత్యవతి స్థానిక టిడిపి నాయకులు మాట్లాడుతూ మతుడి కుమార్తెలకు ముగ్గురికి నాలుగు లక్షల చొప్పున 12 లక్షల రూపాయలు మతిని భార్యకు మూడు లక్షలు ఇన్సూరెన్స్‌లతోపాటు సుమారుగా 28 లక్ష రూపాయలు చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకున్న యాజమాన్యం 4 లక్షల రూపాయలు మాత్రమే చెల్లించి కాలయాపన చేస్తూ సరైన సమాధానం చెప్పడం లేదన్నారు. సొమ్ములు చెల్లించేంత వరకు ప్రధాన గేటు దగ్గరనుంచి కదిలేది లేదన్నారు.

న్యూకాన్ కంపెనీ వద్ద ధర్నా చేస్తున్న బాధితులు

మత్తు వైద్యుల సంఘం జాతీయ అధ్యక్షులుగా డాక్టర్ సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : మత్తు వైద్యుల సంఘం జాతీయ అధ్యక్షులుగా డాక్టర్ బాల వెంకట సుబ్రహ్మణ్యం ఎంపికయ్యారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తారక ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం ఎన్నికలకు సంబంధించి ఎన్నికల అధికారిగా డాక్టర్ వెంకటగిరి వ్యవహరించారని తెలిపారు. బాల వెంకట సుబ్రహ్మణ్యం ఎన్నికైనట్లు ఎన్నికల ఆఫీసర్ వెంకటగిరి ప్రకటించారన్నారు. ఈ సందర్భంగా బాల వెంకట సుబ్రహ్మణ్యంనకు డాక్టర్ కామేశ్వరరావు, డాక్టర్ చక్రారావు, డాక్టర్ కుచేలబాబు, డాక్టర్ అచ్చుత్, డాక్టర్ శ్రీనివాస్, అభినందనలు తెలిపారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో ఎల్‌బిఆర్‌సి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - మైలవరం : ఉమ్మడి కష్ణాజిల్లా వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభను కనపరచి పలు పథకాల ను సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు సోమవారం తెలిపారు. ఈ నెల 5న పోరంకిలోని ఉషోదయ పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఉమ్మడి కష్ణాజిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు 7 గోల్డ్ మెడల్స్, 3 రజితం, 1 కాంస్య పతకాలు సాధించారన్నారు.

ఉత్సాహభరితంగా బ్యాడ్మింటన్ టోర్నీ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : యోనెక్స్ సన్‌రైజ్ ఆలిండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మెయిన్ డ్రా పోటీలలో సోమవారం రెండవ రౌండ్ పోటీలు జరిగాయి. అండర్ -15, అండర్ -17 విభాగాలలో బాల, బాలికలకు, మిక్స్‌డ్ విభాగాలలోనూ పోటీలు జరిగాయి. నగరంలోని దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలోనూ, పటమట చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో గురునానక్ నగర్‌లోని సాయి సందీప్ బ్యాడ్మింటన్ అకాడమి నందు పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు కె.ద్వారకానాథ్ తెలిపారు. ఈసందర్భంగా విజేతల వివరాలను తెలిపారు.

అండర్ -15 : బాలుర విభాగంలో అవధూత్ కడమ్ (మహారాష్ట్ర) 21-10, 17-21, 21-7 పాయింట్లతో మార్టిన్ ఇన్‌గుడమ్ (మణిపూర్)పై, కిరణ్ నాగుంచి (కేరళ) 21-10, 21-11 పాయింట్లతో వజ్ర చౌదరి (తెలంగాణ)పై, అఖిల్ రెడ్డి బొబ్బా 17-21, 21-16, 21-7 పాయింట్లతో కృషి భార్గవ్ (తెలంగాణ)పై విజయం సాధించారు. మరో మ్యాచ్‌లో కరనాష్ నాయుడు (కర్ణాటక), 21-15, 8-21, 21-18 పాయింట్లతో విరేన్ సేఠ్ (పంజాబ్)పై విజయం సాధించారు. బాలికల విభాగంలో ఎస్.ఆర్.దీక్ష (తమిళనాడు) 21-10, 21-18 పాయింట్లతో మోహిత పోలవరం (తమిళనాడు)పై, రిషిక నంది (డిల్లీ) 21-11, 21-7 పాయింట్లతో స్నేహ మౌర్య (డిల్లీ)పై, నిధి ఆత్మారామ్ (కర్ణాటక) 21-15, 21-14 పాయింట్లతో అరభి విజయకుమార్ (మధ్యప్రదేశ్)పై, దక్షయాణి పాటిల్ (మహారాష్ట్ర) 21-18, 21-18 పాయింట్లతో శౌర్య మాధవి (మహారాష్ట్ర)పై విజయం సాధించారు. **అండర్ -17:** బాలుర విభాగంలో ఎల్.రాయ్ (తమిళనాడు) 21-15, 21-16 పాయింట్లతో కోణార్క్ ఇచ్చేకర్ (మహారాష్ట్ర)పై, ప్రతీక్ కౌండిల్య (కర్ణాటక) 21-13, 15-21, 21-19 పాయింట్లతో నవనీత్ (తెలంగాణ)పై విజయం ఆధించారు. బాలికల విభాగంలో నైషాకౌర్ భాటియా (మహారాష్ట్ర) 10-21, 21-12, 21-11 పాయింట్లతో భాగ్యశ్రీ (తమిళనాడు)పై, రమ్య ప్రవీన్ (తమిళనాడు) 21-6, 21-15 పాయింట్లతో సమీక్షారెడ్డి (తెలంగాణ)పై విజయం సాధించారు.

కెజిబివి టీచర్లు అంకితభావంతో పని చేయాలి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) చదువుతున్న విద్యార్థినిలకు ఉజ్వలభవిష్యత్తు ఇవ్వడానికి ప్రతి టీచర్ అంకితభావంతో పని చేయాలని, తద్వారా బాలికా విద్యాభివద్ధికి కషి చేయాలని సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు అన్నారు. కేజీబీవీల్లో కొత్తగా నియామకమైన టీచర్లకు' ఆరు రోజుల పాటు వత్యంతర శిక్షణా కార్యక్రమాన్ని విజయవాడలో మేరి స్టెల్లా కాలేజీ సమావేశ మందిరంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా, సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుకరిస్తూ పాఠాలు బోధించాలన్నారు. ఈ సమావేశంలో కేజీబీవీ సెక్రటరీ శ్రీ డి.మధుసూదనరావు, స్టేట్ రిసోర్సు పర్సన్లు పాల్గొన్నారు.

రెండో విడత శిక్షణ ఈ నెల 16 నుంచి 21వరకు : మొదటి విడతలో భాగంగా సోమవారం నుంచి 11వ తేదీ వరకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ టీచర్లకు విజయవాడలోనూ, బొటనీ, జువాలజీ, కెమిస్ట్రీ టీచర్లకు విశాఖపట్నంలో శిక్షణ జరుగుతుంది. ఈ నెల 16 నుంచి 21వరకు రెండో విడతలో భాగంగా మ్యాథ్స్, ఫిజిక్స్ టీచర్లకు తిరుపతిలో, సోషల్ స్టడీస్, ఎకానమిక్స్, హిస్టరీ, సివిక్స్, కామర్స్, వ్యాయామ విద్య టీచర్లకు అనంతపురంలో శిక్షణ ఇవ్వనున్నట్లు సమగ్ర శిక్ష ఎస్పీడీ శ్రీ బి.శ్రీనివాసరావు తెలిపారు.

సూచనలిస్తున్న సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు

యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుందరయ్య, శ్రీనివాస్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కుక్కడపు శ్రీనివాసరావు, అలవాల సుందరయ్య మరోసారి ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఎన్‌టిఆర్ జిల్లా శాఖ ద్వితీయ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగిన సంగతి తెలిసిందే. ఈ సమావేశాల్లో భాగంగా 2023-24 సంవత్సరానికి సంబంధించి 15 మందిని జిల్లా ఆఫీస్ బేరర్స్‌గా ఎన్నుకున్నారు. గత సంవత్సరం నుండి అధ్యక్షులుగా ఉన్న కె.శ్రీనివాసరావును మరోసారి అధ్యక్షులు గానూ, ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి కృష్ణాజిల్లా నుండి పనిచేస్తున్న సుందరయ్యను నాల్గోసారి ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా యుటిఎఫ్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కె.యస్.యస్.ప్రసాద్ వ్యహరించారు. పరిశీలకులుగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యస్.పి.మనోహర్ కుమార్ వ్యవహరించారు. గౌరవాధ్యక్షులుగా మచ్చా శ్రీనివాస్, కోశాధికారిగా పి.నాగేశ్వరరావు, సహ అధ్యక్షులుగా ఎం.కృష్ణయ్య, సహాధ్యక్షురాలుగా డి.అపర్ణ, కార్యదర్శులుగా కె.గంగరాజు, బి.సి.హెచ్.సూర్య నారాయణ, డి.హరిప్రసాద్, బి.రెడ్‌స్టార్, పి.భవానీ, షేక్ హుస్సేన్ సాహెబ్, బి.రమణయ్య, జె.సుధానంద్, ఏ.అనంత్‌కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా నుండి ఐదుగురిని ఆడిట్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఏ.గోపాలకృష్ణ (కన్వీనర్), ఎన్.ముత్తయ్య (మైలవరం), పులి శ్రీనివాసరావు (కంచికచర్ల), ఎల్.చంటి (ఏ.కొండూరు), జె.రామకృష్ణ (విజయవాడ సిటీ) ఎన్నికయ్యారు.

సుందరయ్య, శ్రీనివాస్

బిల్డర్ల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బిల్డర్ల సమస్యలను గుర్తించి టిడిఆర్ బాండ్లకు సంబంధించిన సమస్యను వెంటనే పరిష్కరించాలని కాన్ఫడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) విజయవాడ చాప్టర్ అధ్యక్ష, కార్యదర్శులు డి.రాంబాబు, వి.శ్రీధర్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ సెక్రటరీ శ్రీలక్ష్మిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా డి.రాంబాబు, వి.శ్రీధర్‌లు మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఉన్న ఎంతో మంది బిల్డర్లు, సొంతిల్లు కట్టుకుందామనే సామాన్య ప్రజానీకం అఫీషియల్‌గా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉంచినట్ల తెలిపారు. పురపాలక శాఖ నిబంధనలను అనుసరించి పశ్చిమ గోదావరి జిఆల్ల తణుకు టిడిఆర్ బాండ్లను కొనుగోలు చేసినట్లు తెలిపారు. కానీ తణుకు టీడీఆర్ బాండ్ల ద్వారా సమర్పించిన అప్లికేషన్లను దురదృష్టవశాత్తూ ఎపి ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. బిల్డర్ల సమస్యను వెంటనే గుర్తించి తగు న్యాయం చేయాలని కోరారు.

శ్రీలక్ష్మికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

పలు సమస్యలపై స్పందనలో వినతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జగనన్న కాలనీ లేఅవు ట్‌ను అభివద్ధి చేయాలని, ఈలప్రో లులో జగనన్న కాలనీ లేఅవు ట్‌ను అభివృద్ధి చేయా లని స్పంద నలో ఎంపిపి పాల డుగు జ్యోత్స్న వినతిపత్రం అందజేశారు. సోమ వారం జాయింట్ కలెక్టర్‌కు స్పంద నలో ఈ వినతిపత్రం అందజేశారు. ఇదే అంశంపై జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అనేక సార్లు వినతిపత్రం అందజేసినప్పటికి ఈలప్రోలు జగనన్న కాలనీ లేఔట్‌లో ఎటువంటి అభివద్ధి జరగలేదని, గుంటుపల్లి, జూపూడి, తుమ్మలపాలెం గ్రామాలకు సంబంధించిన 780 మంది లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గుంటుపల్లి తుమ్మలపాలెం గ్రామాలకు సంబంధించిన ప్రజలు రోడ్డు దాటే క్రమంలో రోడ్డు ప్రాణాలు కోల్పోతున్నారని తక్షణమే ఆ లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

వినతిపత్రం ఇస్తున్న ఎంపిపి

కాపీలు దహనం చేస్తున్న దృశ్యం

ఎఫ్ఐఆర్ కాపీలు దహనం

ప్రజాశక్తి - మైలవరం : కేంద్ర ప్రభుత్వం న్యూస్ క్లిక్ మీడియా సంస్థ అధిపతి ప్రబీర్ పురకాయస్తపై పెట్టిన అక్రమ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీలను సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. మండలంలోని చంద్రగూడెం పూల మార్కెట్ వద్ద జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి.ఆంజనేయులు మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియాపై కేంద్రంలోని బిజెపి ఆంక్షలు విధించడం మీడియా నోరు నొక్కేయటమన్నారు. నిజాలను నిర్భయంగా ప్రజలకు తెలియజేస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వ్యవహరిస్తున్న మీడియాను అడగదొక్కాలని చూస్తే తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.సుధాకర్, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు రావుల సుబ్బారావు వజ్రాల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

జర్నలిస్టుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా అర్హులైన జర్నలిస్టుల దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిమాండ్ చేస్తూ జర్నలిస్టు సంఘాలు ఎపి డబ్ల్యు జెఎఫ్, నందిగామ జర్నలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్, ది న్యూ ఇండియా జర్నలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్, ఎపిజెఎఫ్ పలు సంఘాల ఆధ్వర్యంలో నందిగామ జర్నలిస్టులు సోమవారం నందిగామ ఆర్డీవో పి.సాయిబాబాకు వినతిపత్రం అందజేశారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా ఇళ్ళ స్థలాలు, పక్కా గహాలు మంజూరు చేసి ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయిన జర్నలిస్టులకు వేజ్ బోర్డు ద్వారా కనీసం నెలకు రూ.15 వేలివ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం, హెల్త్ కార్డులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల వెల్‌ఫేర్ అసోసియేషన్ నందిగామ అధ్యక్షుడు వెలది సుగుణ శేఖరరావు, ఎపిడబ్ల్యుజెఎఫ్, సంఘాల నాయకులు ఆకుల వెంకట నారాయణ, పఠాన్ మీరా హుస్సేన్ ఖాన్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

కరాటేలో 'హర్షా' విద్యార్థుల విజయం

ప్రజాశక్తి - తిరువూరు : జిల్లా ఖమ్మం పట్టణంలో వర్తక్ సంఘ భవనంలో ఈ నెల 5వ తేదీన సుమన్ షోటో, ఖాన్ కరాటే వారు నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో తిరువూరు హర్షా కరాటే ఇన్స్టిట్యూట్ విద్యార్థులు వివిధ విభాగాల్లో విజయ కేతనం ఎగురవేశారు. ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలతో పాటు కుమిటీ జూనియర్స్ విభాగంలో చాంపియన్షిప్ కప్‌ను కైవసం చేసుకొని సినీహీరో సుమన్ చేతుల మీదగా బహుమతులు అందుకున్నారని కోచ్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ పోటీలకు తిరువూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మోతీలాల్ అతిథులుగా హాజరైనట్లు చెప్పారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.